ప్రజాశక్తి ఆదివారం అనుబంధం
జూన్ 22, 2008
ENTERED
కథా నిలయం
శ్రీకాకుళం
వానా కాలం
వ్యాధుల కాలం

హ్యాపీబర్త్‌డే

(2008 జూన్-22 నుంచి-
2008 జూన్-28 వరకు)

సాయి కుమార్
5సం॥, జూన్-28
మంగలక్ష్మి-సత్తిబాబు
వడ్డాది-విశాఖపట్నం

సూరజ్‌కుమార్
1సం॥, జూన్-2007
మణి-శాంతభూషణం
రామచంద్రాపురం-కృష్ణా

ఆర్. భాష్యన్
3సం॥, జూన్-23
సుజాత-శ్రీకాంత్
తునికిపాడు-కృష్ణా

ఎస్. భార్గవ్
జూన్
శ్రీలత-నాగచారి
మేళ్లచెరువు-నల్లగొండ

డి. సామ్యూల్
జూన్-26
రత్నకుమారి-నాగరాజు
మద్రివాడ-కృష్ణా

డి. మేరీ ప్రసన్న
జూన్-23
రత్నకుమారి-నాగరాజు
మద్రివాడ-కృష్ణా

అనిరుద్ రాహుల్
2సం॥, జూన్-24
లావణ్య-గిప్పన్
గోనెగండ్ల-కర్నూలు

అజ్లాన్‌ఖాన్
2సం॥, జూన్-2006
కౌసర్-యూనిస్‌ఖాన్
బుర్హాన్‌పురం-ఖమ్మం

ENTERED
కృష్ణ నిలయం
శ్రీకాకుళం

అంకితభావం, కృషి, పట్టుదలతోనే విజయం సాధ్యం

మన అతిథి

పేరు	:	ఏలే లక్ష్మణ్
తల్లిదండ్రులు	:	వీరమ్మ, చంద్రయ్య
స్వగ్రామం	:	కదిరేనిగూడెం, నల్గొండ జిల్లా
పుట్టినతేదీ	:	4-12-1964
విద్యార్హతలు	:	బి.ఎఫ్.ఎ, పెయింటింగ్ (జెఎన్‌టియు కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, హైదరాబాద్)
వృత్తి-ప్రవృత్తి	:	సమకాలీన చిత్రకళ
ఇష్టమైనది	:	మనం లేనప్పుడు కూడా మన గురించి మంచిగా మాట్లాడుకోవడం
ఇష్టపడనిది	:	అహం ప్రదర్శించడం
లక్ష్యం	:	చివరిదాకా పెయింటింగ్ వేస్తుండడం
ప్రదర్శనలు	:	ఇమేజెస్ ఆఫ్ కదిరేనిగూడెం

ఐసిఎస్‌ఎస్‌ఆర్ ఆర్ట్ గ్యాలరీ, హైదరాబాద్ (1999), మూడ్స్ అండ్ కలర్స్, ఫిదా ఆర్ట్ గ్యాలరీ, సింగపూర్ (2006), తానా ఆర్ట్ గ్యాలరీ, యు.ఎస్.ఎ (1995), ఆర్టిస్టు క్యాంప్ జపాన్, ఈజిప్టు (2008), కాంటెంపరరీ ఆర్ట్ ఇటలీ (2005), ట్రెడిషన్ టు మోడర్నిటీ, జర్మనీ, (2004), ప్రకృతి ఆర్ట్స్, హాంకాంగ్ (2005), ఎపి ఆర్ట్స్ లీలా లాంచ్ న్యూయార్క్ (2007), హైదరాబాద్, ముంబాయి, కొచ్చిన్, అహ్మదాబాద్, పాండిచ్చేరి, న్యూఢిల్లీ, కోల్‌కతా, బెంగుళూరు వంటి పట్టణాల్లో నూరుకు పైగా చిత్ర ప్రదర్శనలు చేశారు.

బహుమతులు: అమెచ్యూర్ ఆర్టిస్ట్ అసోసియేషన్, నల్గొండ వారు నిర్వహించిన పోటీలలో కాంశ్య పతకం (1987), కోనసీమ చిత్రకళా పరిషత్ అమలాపురం వారు నిర్వహించిన పోటీలలో బంగారు పతకం (1993), హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ వార్షిక పెయింటింగ్ పోటీలలో అవార్డు (1995).

సినీరంగంలో: రామ్‌గోపాల్ వర్మ రూపొందించిన 'రంగీలా, సత్య' చిత్రాలకు పబ్లిసిటీ డిజైనర్‌గా, 'తోడు, నిరంతరం, పాత నగరంలో పసివాడు, ఇన్‌స్ట్రుమెంటల్ అమెరికన్స్' చిత్రాలకు ఆర్ట్ డైరెక్టర్‌గా చేశారు.

మన రాష్ట్రంలో సమకాలీన చిత్రకళకు ఆదరణ వుంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందుతున్న ఆర్టిస్టులు మన రాష్ట్రంలో అధికంగానే వున్నారు. పల్లెల నుంచి వచ్చిన యువ చిత్రకారులు రాణిస్తున్నారు. డిగ్రీ, పీజీ స్థాయిల్లో చిత్రకళను అభ్యసించే అవకాశాలు వుండడం వల్ల అత్యుత్తమ చిత్రకారులు తయారవుతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో విలువలు మారడం సహజం. అయితే వాటిని కాపాడడంకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. సాంకేతిక ప్రగతిని వినియోగించుకుంటూనే సహజ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలి. కానీ ఆధునికతకు, సాంకేతికతకు బానిస కాకూడదు. నా పల్లెల్లో వున్న ప్రజలను, ప్రకృతిని చిత్రించడానికి నేను అధిక ప్రాధాన్యత ఇస్తాను. తద్వారా వాటిలో అంతర్లీనంగా వున్న మధురమైన అనుభవాలతో మమేకమవడాన్ని ఇష్టపడతాను. చిన్న చిన్న సంఘటనల్లో దాగివున్న ఆనందాన్ని కనుగొనడాన్ని చిత్రించడం ఇష్టపడతాను. చేసే పని పట్ల అంకితభావం, గౌరవం, పట్టిన పట్టు విడవక నిరంతరం కృషి చేయడం, ఆసక్తి, ఒక రగిలే హృదయంతో కూడిన తపనతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధ్యమవుతాయి.

లక్ష్మణ్

ఈ సంచికలో....

టపా	...	2
తెలుసుకుందామా	...	6
సీరియల్	...	8
సినిమా	...	10
న్యాయసలహాలు	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
చూద్దామా	...	17

ఇంకా...

జ్ఞాపకాలు ... 3

పికెటింగ్

విజ్ఞాన వీచిక	...	18
లాహిరి లాహిరి	...	20
మనసా... తెలుసా	...	22
రుచి	...	23
కొత్త పుస్తకాలు	...	24

మంచిపుస్తకం ...19

దేవులపల్లి పాటలతోట



కథ ... 4

కుట్ర...





విష్ణువర్ధనరెడ్డి సందేశం సూపర్

జూన్ 8వ తేదీ ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో అతిథి మాటలో ఎంతో వాస్తవం వుంది. వ్యవసాయ రంగంలో మన రాష్ట్రం, దేశం ఎంతో అభివృద్ధి సాధించినప్ప టికీ, తిండిలేని వారు చాలా మంది ఉన్నారనడంలో సందేహం ఏమాత్రం లేదు. ఈ వారం మన అతిథి డాక్టర్ ఆదాల విష్ణువర్ధనరెడ్డి గారి సందేశం సూపర్. వ్యవసాయ రంగానికి ఉన్న ప్రాముఖ్యతను వివరిస్తూ మేలైన, నాణ్యమైన విత్తనాలను తయారు చేసి రైతులకు అందించడంలో ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయపు విలువలన్ను మాకు చక్కగా అందించారు. వ్యవసాయ రంగానికి ఎనలేని కృషి చేస్తున్న విష్ణువర్ధనరెడ్డి గారికి నా.. నమస్సులు..

అపురూపమైన కళా ఖండాల అందాలను, ఎంతో మందికి పరిచయం చేస్తూ..సంస్కృతి సంప్రదాయాలను నేటి తరానికి అందిస్తోంది సాలార్‌జంగ్ మ్యూజియం. దీనికి సంబంధించిన అన్ని వివరాలను అట్టమీద కథలో వివరంగా తెలియజేశారు. అసలు ఆ వివరాలన్నీ చదువుతుంటేనే అక్కడికెళ్లి ఒక్కసారైనా చూడాలనిపించేలా వుంది. ఫొటోలు కూడా బాగున్నాయి.

కర్రా వరప్రసాద్, యలమర్రు, కృష్ణాజిల్లా.

నాగుల అందాలు అదరహో...

8-6-08 నాటి 'స్నేహ' సంచికలో అట్టమీద కథగా గీతావాణి అందించిన సాలార్‌జంగ్ మ్యూజియం విశేషాలు అద్భుతంగా ఉన్నాయి. ఇలాంటి పురావస్తు ప్రదర్శనశాల మన హైదరాబాద్‌లో ఉండడం మన రాష్ట్ర ప్రజలందరి అదృష్టం. విజ్ఞానవీచికలో మొక్కల నుండి ఇంధనాన్ని తయారు చేయాల్సి వచ్చిన సంగతి, సైన్స్ శక్తి ఎంత బలమైందో తేటతెల్లం చేసింది. సమ్‌థింగ్ స్పెషల్‌లో ప్రచురించిన బుల్లి చొక్కా లాంటి ప్రయోగాలు, సంగిశెట్టి కృష్ణ భవిష్యత్తులో మరిన్ని చేసి, ఖ్యాతి పొందాలని మనసారా కాంక్షిస్తున్నాము. వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గుతుందనుకోవడం ఒక అపోహేనని మనసా.. తెలుసా.. ద్వారా తెలుసుకున్నాం. నాగుల మీద ప్రకృతి అద్దిన రంగులు చూసి ప్రకృతి విచిత్రాలను తలచి.. అచ్చెరువొందనివారెవరు? అందాలైనా, అద్భుతాలైనా.. ప్రకృతి వరాలే కదా అనిపించింది. అన్నదాతను ఆదుకోవాలని ఆలోచించే వారిలో ఆదాల విష్ణువర్ధనరెడ్డిగారు ఉండడం హర్షించదగినది.

నేమాన సుభాష్ చంద్రబోస్, ఇలసిపురం జంక్షన్, శ్రీకాకుళం.

మంచిపుస్తకాలు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు

సాలార్‌జంగ్ మ్యూజియం గురించి ఇచ్చిన కవర్ పేజీ వ్యాసం బాగుంది. అనేక చారిత్రక అంశాలు తెలిశాయి. ఆయుధాలు, వస్త్రాలు, శిల్పాలు, విగ్రహాలు మొదలైన అనేక విషయాలు తెలియజేశారు. భారతీయ సాహిత్య నిర్మాతలలో ఒకరైన ఆరుద్ర పుస్తకం గురించి చేసిన పరిచయం బాగుంది. మంచి విలువలతో కూడిన పుస్తకాలు పరిచయం చేస్తున్నందుకు కృతజ్ఞతలు. మొక్కల నుండి ఇంధనం గురించి తెలియచేసిన సైన్స్ వ్యాసం బాగుంది.

టి. శ్రీరామమూర్తి, గాజువాక, విశాఖపట్నం.

అద్భుత ప్రపంచం

ఈ ప్రపంచమే గొప్ప అద్భుతం! అందులో సాలార్‌జంగ్ మ్యూజియం మరుపురాని అద్భుతం! అక్కడ వింతలు, విశేషాలు చదివినంత మాత్రాన మ్యూజియంలో విహరించిన అనుభూతిని ఈ వారం అట్టమీది కథ కలిగించింది. అక్కడ గడియారంలో గంటలు కొట్టే బొమ్మ ప్రపంచం మొత్తంమీదా మరెక్కడా లేదని తెలిసి ఆశ్చర్యం కలిగింది. అలనాటి పూర్వీకులు ఎంతటి నైపుణ్యం గలవారో ఈ గంటల గడియారం ద్వారా తెలుసుకున్నాము. రానున్న రోజుల్లో పెట్రోల్, డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా బయోటెక్నాలజీ ద్వారా రైళ్లు, కార్లు, మోటారు వాహనాలు, విమానాలు, పొగ ఓడలు, భారీ పరిశ్రమలందు యంత్రాలు నడవడానికి చెట్ల ఆకులు, కాండాల ద్వారా ఉత్పత్తి అయ్యే ఇంధనాల (ఆయిల్) తయారీకి సంబంధించిన విజ్ఞాన వీచిక వ్యాసం ఎంతగానో ఆలోచింపజేసింది. ఈ నాటి యువశాస్త్రవేత్తలు ఇప్పటి నుండే చెట్ల నుండి, ఆకులనుండి, మొక్కల నుండి, సముద్ర నీటి నుండి ఆయిల్స్ కనిపెట్టడానికి కృషిని



నిరంతరం కొనసాగించినా రానున్న రోజుల్లో ప్రపంచానికి ఎంతో మేలు జరుగుతుంది. తెలుగు చలనచిత్ర రంగంలో నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు స్వర్ణయుగాన్ని సృష్టించారు. పౌరాణిక, జానపద, సాంఘీక చిత్రాలు నభూతో న భవిష్యత్‌గా కోట్లాది ప్రేక్షకులకు నవరసభరితం గావించాయి. ఎన్‌టిఆర్ విశేషాలు మరుపురానివి.

జె.సుధాకర్ పట్నాయక్ , కాకినాడ, తూర్పుగోదావరి.

తనివి తీరలేదు

జూన్ 8న స్నేహ చివరి అట్ట లోపలి పేజీ చాలా అద్భుతంగా ఉంది. అందులోని నాగుల అందాలు వర్ణనాతీతం. ఎన్నిసార్లు చూసినా తనివితీరలేదు. సేకరణకర్తకు మా అభినందనలు. ప్రచురించిన మీకుకూడా! ఎస్.వెంకట్రావు గారి వ్యాసాలు బాగుంటున్నాయి. చదివిస్తున్నాయి. సాలార్‌జంగ్ మ్యూజియం, కాకర్లమూడి విజయ్‌గారి విజ్ఞాన వీచిక బాగున్నాయి.

ఎన్.పి.ప్రభాకర్‌రావు, దత్తసాయి అపార్ట్‌మెంట్స్ , హైదరాబాద్



ఆహ్వానం

మీరు జోక్స్ బాగా వేస్తారా! వాటిని విన్న మీ స్నేహి తులు, సహోద్యోగులు, ఇరుగు పొరుగు పడీపడీ నవ్వుతారా! మరైతే ఇంకా ఆలోచిస్తున్నారేంటండీ బాబూ. మా పాఠకులను కూడా మీ జోక్స్‌తో కడుపుబ్బా నవ్విం చండి. గిలిగింతలు పెట్టండి. మీరు రుచి కరమైన వంటలు, అల్పా హారాలు, పానీయాలు... చేస్తుంటారా. వెజ్, నాన్ వెజ్ కూరలు వెరైటీగా చేస్తుం టారా. వెంటనే ఓ కాగితం, పెన్నూ తీసుకోండి. మీరు మాకు పంపదల చుకున్న వంటకానికి కావాల్సిన పదార్థాలు, కొలతలు, వండే విధానం వివరంగా రాసి మాకు పంపండి. ప్రచురిస్తాం.

మా చిరునామా: ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20.

ENTERED

జ్ఞాపకాలు...

పికెటింగ్

పర్సా భారతీదేవి

నేను ఎరిగినంతలో ఏటా ధరలు పెరగటమేకాని, తగ్గినట్లు నాకు గుర్తులేదు.
"పెరుగుట విరుగుట కొరకే ధర హెచ్చుట తగ్గుట కొరకే తథ్యము సుమతీ" అని నా చిన్నతనంలో మా నాన్నగారు చదివించిన సుమతీ శతక పద్యం మాటిమాటికీ గుర్తొస్తుంది. సుమతీ శతక కారుడు ఏ అనుభవంతో రాశాడోకాని నాకు ఊహ వచ్చినప్పటి నుండీ దుకాణాల్లో జనం కొనుక్కునే సరుకుల ధరలు తగ్గినవనే మాట నేనెన్నడూ వినలేదు.
ఆ..! ఒకటి మాత్రం నాకు గుర్తుంది. పంటలు చేతికొచ్చే రోజుల్లో ధరలు పడిపోయినాయనీ పెట్టిన ఖర్చులు కూడా పూడేటట్లు లేదనీ రైతులు లబోదిబోమని మొత్తుకోవటం నేను అనేకసార్లు విన్నాను.



మా నాన్నగారు పల్లెటూళ్లో బడిపంతులు. మాకు పొలాలు లేవు. మేము పంటలు పండించిందీ లేదు. వచ్చే కొద్దిపాటి జీతంతో నెలనెలా కావలసిన సరుకులు దుకాణంలో కొనుక్కోవటమే కదా? దుకాణానికి వెళ్ళివచ్చినప్పుడల్లా "అబ్బా! ధరలు మండిపోతున్నాయి" అని మా నాన్నగారు అనటం ఎన్నోసార్లు విన్నాను. మా నాన్నగారికి జీతం నెల నెలా పెరగదు. ధరలు మాత్రం అప్పుడు ఇప్పుడు అని కాక ఎప్పుడూ పెరిగేవి.

ధరలు పెరిగినప్పుడల్లా మా నాన్నగారు తెచ్చే సరుకుల మూట బరువు తగ్గేది. మా అవసరాల్లో కోత పడుతుండేది. 'మాకు అది కావాలి ఇది కావాలి' అని పిల్లలం మా అవసరాల పట్టిక చదివితే 'ఏం చేయాలర్రా! ధరలు మండిపోతున్నాయి. మీ కోర్కెలు తీర్చేదెట్లా?' అని తనకొచ్చే జీతమూ... కొట్టువాడు ఇచ్చిన ఖర్చు పట్టీ మా ముందర పరిచేవారు. 'ఏది తగ్గించి ఏది కొందామో చెప్పండర్రా' అని మమ్మల్ని అడిగేవారు. ఏమీ చెప్పలేక తెల్లమొఖాలు వేసేవాళ్ళం. 'వచ్చే నెల చూసుకుందాములే' అనుకునేవాళ్ళం. కాని నెలనెలా అదే తంతు. మా కోర్కెలు వాయిదా పడుతుండేవి. అవి నా చిన్ననాటి సంగతుల్లు. పెళ్లికాక ముందు జరిగిన కథ.

కాని ఇప్పుడో... కాపురానికొచ్చి పిల్లలను కని... పెద్దవాళ్ళను చేస్తూ మా నాన్నగారు చెప్పిన సమాధానాలే నా పిల్లలకు చెప్పాల్సొచ్చింది. అవే సమస్యలు. అవే సమాధానాలు. నెలనెలా పిల్లల ఋంగమూతులు చూడాల్సి రావటం.

1973లో రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి పనిచేయాల్సి వచ్చింది. కొత్తగూడెం నుండి విజయవాడకు మకాం మార్చాం.
వచ్చిన దగ్గర నుండీ ఉదయంగారి ప్రోత్సాహంతో సంఘంలో చేరి కార్యక్రమాల్లో పాల్గొనటం ప్రారంభించాను. పిల్లలను ఆ పాఠశాలల్లో చేర్పించటానికి ఉదయంగారే తోడ్పడ్డారు. పిల్లలు హైస్కూలు స్థాయికి అందుకున్నారు. కాబట్టి వారి పనులు వారు చూసుకునే స్థితి వుండటంతో నాకు వెసులుబాటు చిక్కింది.

షరా మామూలన్నట్లు నిత్యావసరాల ధరలు భగ్గుమన్నాయి. ఎక్కడ చూసినా ఇవే చర్చలు. మహిళా సంఘం సభ్యత్వం చేర్పించటానికి వెళ్లిన ప్రతిచోటా ధరలు పెరుగుదల గురించే మహిళలు ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయం మీద మహిళా సంఘం చర్చించి కార్యక్రమం రూపొందించింది. సూపర్ బజార్ దగ్గర పికెటింగ్ చేయాలని తీర్మానించింది. ఒక రోజున ఉదయంగారు మా ఇంటికి వచ్చారు.

"ఏమోయ్ బాభీ! రేపు ఉదయం మనకొక పని వుంది. నీవు త్వరగా తయారై ఆఫీసుకు రావాలి" అన్నది.

'ఏమిటి సంగతి?' అన్నాను.

"బజార్‌లో ధరలు బాగా పెరిగాయికదా? గవర్నమెంటు నడిపే సూపర్ బజార్ ముందర మన సంఘంవాళ్ళు పికెటింగ్ చేస్తారు. నీవు కూడా పాల్గొనాలి" అన్నది. సరేనని మర్నాడు పెందలకడే పనులు పూర్తిచేసుకుని పిల్లలను బడికి పంపేశాను. ఉదయంగారు అనుకున్న సమయానికి రానేవచ్చింది. ఇద్దరం కలిసి సరిగ్గా రాఘవయ్య పార్కు పక్కనే వున్న సూపర్ బజార్ దగ్గరకు వెళ్ళాం. అన్ని పేటల నుండి మహిళలు చేరుకుంటున్నారు. వచ్చినవాళ్ళం దరం సూపర్ బజార్ గేటు ముందర లైనుగా నిలబడ్డాం. మిగతావాళ్ళకోసం ఎదురుచూస్తున్నాం. ఇంతలోనే పోలీసులు రానే వచ్చారు. ఉదయంగారు ఆమె పక్కన నేను గేటుకు అడ్డంగా నిలబడి వున్నాం.

'ధరలు తగ్గాలి' అని నినాదాలిస్తున్నాం. ఒక పోలీసు వచ్చి 'తప్పుకోండి తప్పుకోండి' అంటూ లాఠీతో ఉదయంగారి నెత్తిన ఠంగ్‌మని కొట్టాడు.
'అమ్మో! చచ్చితిని కదా' అంటూ ఆమె దిమ్మెరపోయి కూలబడింది.

'ఎలా వుంది?' అని ఆమెను పరామర్శించాను. 'దెబ్బకు చుక్కలు కనిపించాయి' అన్నది.

'ఎందుకు కొట్టావు? మేమేం చేశామని? మేం ఎవరినీ ఏమీ అనలేదే. ధరలు తగ్గాలన్నాం. తప్పా? మీకు మాత్రం ధరలు పెరగలేదా?' అని నేను పోలీసుతో వాదనకు దిగాను. మా వాదన జరుగుతూనే వుంది. అంతకంతకూ మహిళలు ఎక్కువ సంఖ్యలో వచ్చి చేరుతున్నారు. నినాదాలు ఇస్తున్నారు.

బందర్‌రోడ్డు రద్దీగా వుంటుంది. ట్రాఫిక్ అంతా సూపర్ బజారు ముందుగానే వెళ్ళాలి. ఒక గంటసేపు మేము నినాదాలిచ్చేసరికి రోడ్డంతా జనంతో నిండిపోయింది. ట్రాఫిక్ జాం అయింది.

పోలీసులు హడావిడిచేసి మమ్మల్ని లారీలో ఎక్కించారు. డ్రైవరు లారీని నడపటంతో ఒక్కసారి కుదుపిచ్చింది. ఆ కుదుపుకు నేను ముందుకు తూలి పడిపోయాను. దెబ్బ తగిలి స్పృహ తప్పిపోయాను. మహిళలు గొడవచేసి లారీని ఆపుచేయించారు.

స్పృహలేని నన్ను సూర్యారావు పేటలోని హాస్పిటల్‌కు చేర్చారు. డాక్టర్ భాస్కర్‌రావుగారు చికిత్స చేశారు. ఒక గంట తర్వాత నేను స్పృహలోకొచ్చాను.

'మహిళలందరు ఉన్నచోటికి నన్ను పంపండి' అని డాక్టర్‌గారిని అడిగాను. 'నీ పరిస్థితి బాగాలేదు. నిన్ను ఇంటికి పంపుతాను. ఆ మహిళలకు నేను కబురు పంపుతాను. మీరు ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకోండి' అని డాక్టరుగారు చెప్పారు.

ఇంజక్షను ఇచ్చారు. ఇద్దరు మహిళలు వెంట రాగా ఇంటికి చేరుకున్నాను. ఈ లోగా ఉద్దరాజు రామంగారు పర్సాగారి కోసం కబురు పంపారు. పర్సాగారు రావటం ఆలస్యమైంది. ఆయన రాకముందే నేను ఇంటికి చేరాను. రామంగారు మేము ఒకే కాంపౌండ్‌లో వేరువేరు వాటాల్లో వుంటున్నాం. రామంగారు వచ్చి పరామర్శించారు.

విజయవాడలో నేను పాల్గొన్న మొదటి ఆందోళన అది. రాష్ట్ర కమిటీ బాధ్యులు దూరంగా నిలబడి పికెటింగ్ జరిగిన తీరు గమనించారని తర్వాత తెలిసింది.

కుట్ర

రామలింగ స్వామి

"ఒకప్పుడు బత్తెంలో అడ్డిడు బియ్యం, ఒక కాయకూర పప్పు, ఉప్పు, మిరపకాయలు, చింతపండు... ఉండేవి.. ఇప్పుడంతా సోలడు బియ్యం, పది రూపాయలు అంతే! అలాగ మారిపోయింది కాలం.. ఈ కూరలన్నీ బత్తెంలోనివి కావు.. సింతలపేట కాలింగులిచ్చినవి!" విడమరచి చెప్పాడు వేంకటాచారి.. కూరలను కంచంలోకెత్తుతూ ఎంతో సంబరపడింది గోవిందమ్మ.

"పోన్లెండి!.. ఏ అమ్మ ఇచ్చిందోగాని.. ఈ రెండు రోజులు కూరఖర్చులు వొడ్డెక్కాయి. అన్నట్లు ఎల్లినపని ఏఁవయ్యింది!?" అడిగింది గోవిందమ్మ.

"ఆఁ... బాగా జరిగింది కాని...సెవులు కుట్టినపుడు ఆ పిల్లే చాలాసేపు అల్లరి పెట్టింది. చివరికి కరణంగారు ఎత్తుకుని అటూఇటూ తిప్పితేగాని ఏడుపాపలేదు. తొందరగ నువ్ వంట చేసీ.. మధ్యాన్నం భోంచేసి రాజాం వెళ్లాలి!" తాగిన టీ గ్లాసును ఆమె కందిస్తూ అన్నాడు వేంకటాచారి.

"అలాగేకాని.. ఇప్పుడెందుకు రాజాం వెళ్లడం...!?" అడిగింది గోవిందమ్మ.

"ఇందాకే.. చింతలపేట నుంచి వొస్తుంటే... సాలిపేట పెసిడెంటు తిన్నాధ లేడా..!?.. అతగాని మనవరాలి పెళ్లికని వస్తువులు బెత్తాయించాడు... ఆటన్నిటికీ రజం (బంగారం) కొనాలి!" చెప్పాడు వేంకటాచారి ఆసక్తిగా! అతని మాటలు వింటూనే వంటింట్లోకి వెళ్లి చేత్తో కత్తిపీటతో తిరిగొచ్చింది గోవిందమ్మ.

"ఇంతకీ... ఏటేటి వస్తువులు బెత్తాయించాడు!?" వంకాయలను కోస్తూ అడిగింది.

"చెవిలోలాకులు, తాడు, సెతమానం ముక్కుపుడకతో కలిపి తులం పన్నెండనాల పరకెత్తు.. సెతమానానికి పాతబంగారంతోపాటు వస్తువులన్నింటికీ బయానాగా ఐదువేలిచ్చాడు.

"మరి మిగతా మద్దం (డబ్బు) మాటేటి..!?"

"ఏఁవుంది మామూలే!.. పనయ్యాక నింపాదిగా ఎప్పుడో వసూలు చేసుకోవడమే!"

"ఫర్వాలేదా..సిరపడు (ఆసామి) దబ్బుల్ని ఎగమెద్దడుగదా! అల్ల సిన్నయ్యపేట..నాయుల్లాగ.." అనుమానంగా అంది గోవిందమ్మ.

"అచ్చెచ్చె!..తిన్నాధలంటోడు కాదు. చాలా మరియాదస్తుడు.. నీకన్ని ఇలాంటి అనుమానాలే!" భార్యమాటలను కొట్టిపారేస్తూ ధీమాగా అన్నాడు వేంకటాచారి.

"ఆచారీ!... ఓయ్ వేంకటాచారీ!"

ఒంటిమీద భుజాల వరకూ బనీను.. అడ్డు పంచెకట్టు, పెద్దపెద్ద కళ్లద్దాలు...పూర్తిగా నెరసిన జుత్తు.. కంచుకంఠంతో బయటనుంచి పెద్దగా కేకవేశాడు అప్పల్నాయుడు.

ఎవరా! అని బయటకు వచ్చి చూసింది గోవిందమ్మ. ఆమెను చూస్తునే.."అమ్మీ...బాబునేడా..!?"అని అడిగాడు.

"ఉన్నారు నాన్నా!...లోపలికిరండి" కుర్చీ చూపించి లోపలకు దారి తీస్తూ అందామె. వచ్చి కుర్చీలో కూలబడ్డాడు అప్పల్నాయుడు. అతనికెదురుగా వేంకటాచారి పనిచేసే దుకాణం అమర్చబడి ఉంది.

"ఏవయ్యా!..ఏటిబోగట్టా!... తెల్లారీసరికి ఇలా దిగబడినవ్..!?" కాసేపయ్యాక గుమ్మం పరదా తొలగించి బయటకు వచ్చిన వేంకటాచారి అతన్ని పలకరించాడు. "ఏటిసేత్తావయ్యా!...తెల్లారితే నీ గుమ్మం తొక్కనిదే మాకు దినం తీరడం నేదు... ఎంతయినా ఇంటల్లుడివి గదా!" దుకాణంలో కూర్చోబోతున్న వేంకటాచారి వేపు నవ్వుతూ చూస్తూ అన్నాడు అప్పల్నాయుడు.

"మాటలు నన్నడుగు..మనువు మావోళ్ళ నడుగన్నట్లుగా వుంది నీ తద్దాకారం...నీ మాటలకేటిలేగానీ... తొందరగా వచ్చిన పనేటో సెప్పవయ్యా మావా!"చురకంటించాడు వేంకటాచారి.

అప్పల్నాయుడు తన మొలలో ఉన్న పొట్లాన్ని తీసి దాన్లోంచి బంగారపు నగ నొకదాన్ని తీసి దస్కు మీద పెట్టాడు.

"ఈ తాడు మీ అమ్మిదయ్యా!.. ఓపాలిసూడుమీ ఏటయ్యిందో..!" అన్నాడు. వేంకటాచారి దాన్నొకసారి పరిశీలనగాచూసి మౌనంగా సొరుగులో భద్రపరిచాడు.

"గుండీ దగ్గర తాడు పెరిగింది మాఁవా!.. అతికించి ఉంచుతాను. సాయంతరం.. రా!" అన్నాడు వేంకటాచారి



"అలాగనకుఁవయ్యా!... ఎంతసేపు.. సిటికిలోపని!.. ఇప్పిడేసేసిద్దు.. మజ్జేనం వొంటిగంట బస్సుకు బొట్టి ఆలోల్లింటికి బయలెల్తాది!" బ్రతిమాలాడు అప్పల్నాయుడు.

"నాకిప్పుడు దీరదన్నాన... సాయంత్రంరా!.. నీకెందుకు.. చేసుంచుతాను" నమ్మకంగా అన్నాడు వేంకటాచారి.

"నాయిన్నాయినా.. నీకు పున్నెముంటాది.. అలాగనకు.. బేగిసేసిద్దు!" ప్రాధేయపడ్డాడు అప్పల్నాయుడు..

"చిన్నపనులయితే అల్లుడు దగ్గరకు తీసుకురావడం, పెద్ద పనులయితే షాపు దగ్గర చేయించడం మా అయ్యకలవాటు.. ఏటి సెత్తాం.. అల్లుడంటే అంత నిసాకారం..!" అప్పుడే లోపలనుంచి బయటకొచ్చిన గోవిందమ్మ అప్పల్నాయుడికి 'టీ' అందిస్తూ దెప్పింది. ఆమాట ఎక్కడ తగలాలో.. అక్కడ సూటిగా తగలడంతో కొంచెం తడబడ్డాడు అప్పల్నాయుడు.

> ఆడివూసు..నాదగ్గరెత్తకు ...దొంగమాదజ్జేద్!!" కోపంగా అన్నాడు వేంకటాచారి. "అదేగదా...నాను అంతన్నాను. ఆడ్నిప్పుడు తిట్టినా..కొట్టినా ఇచ్చిన బంగారం, పోయిన పరువు తిరిగొస్తదా సెప్మీ!" అన్నాడు అప్పల్నాయుడు. "అలాగయితే...అలాంటి వెధవల వల్ల ఏ పాపమూ ఎరుగని మాలాటోల్లకె పనివ్వక పోతే మేవంతా ఏటయిపోవాలి. ఊర్లోని మనుషుల మీద...మంచితనం మీద ఆధారపడే మా బతుకులు ఏటవ్వాలి!? మేవంతా ఏం తిని బతకాలి!" వేంకటాచారి మాటల్లో ఆవేశంతోపాటు వాస్తవం ఉందని గ్రహించాడో ఏమోగానీ అనునయంగా ఇలా అన్నాడు అప్పల్నాయుడు.

"అదేమిటమ్మీ!.. నువ్‌గూడా అలాగంతవ్?.. పెద్దోడి సంగతి నీకు తెలీదేటి!?.. అడికి పుట్టిన బుద్దే!.. బెమ్మదేవుడొచ్చి సెప్పినా.. ఇనుకునే రకం కాదు... ఆకాడికి పెళ్లి వస్తువులు మన సరాబు దగ్గర సెయిద్దుంరా అని సిలక్కి సెప్పినట్లు సెప్పినాను.. ఆడు ఇంటేగా..!? కవిటిలో జుల్లరీ సాపెట్టినోడు ఆడి ఫెండట. మాటిచ్చినాననిచెప్పి నా చేతులు కట్టేసినాడు. నన్నేటి సెయ్యమంతారు సెప్పండి!" జరిగిందాంట్లో తన తప్పేమీ లేదన్నట్లుగా చెప్పాడు అప్పల్నాయుడు.

"అది కాదు నాన్నా!.. నీ గురించి కాదుగానీ.. లోకంతీరే అంత.. ఊళ్లో కంసాలోడైతే తినేస్తాడని, ఊరొదిలి పారిపోతాడనీ అనుమానం. అందుకని పనివ్వరు. ఒక వేళ పనిచ్చినా వంటి మీద నుంచి మంటిలో ఆ బంగారం కలసిపోయినంత వరకూ కంసాలోడిని తిట్టని రోజంటూ ఉండదు. అదే షాపులోని షావుకారైతే తరుగు పేరు మీద ఎంత తినేసినా ఫర్లేదు. వస్తువును ఎంతరామిగ చేసినా పళ్లెత్తిమాట అనరు. ఎందుకంటే ఆడు డబ్బునోడు.. తిరిగి అమ్ముకుంటే ఆడిదగ్గరే రేటొస్తాదని!.. అంతేగాని ఈ వృత్తి మీదే ఆధారపడి బతుకుతున్న మేఁమేటి అవుతున్నామో.. కనీసం కన్నెత్తి చూడరు"

సమయం దొరికిందే తడవుగా తన బాధంతా వెళ్లగక్కింది గోవిందమ్మ. మౌనంగా టీ తాగుతున్నాడు అప్పల్నాయుడు. ఆ తర్వాత వేంకటాచారి అందుకున్నాడు. "నాకు తెలీకడుతాను మాఁవా!... ఊళ్లో సరాబంటే కేవలం పెళ్లికి సెతమానం అందించడానికో.. ఆడపిల్లల చెవులు కుట్టడానికో తప్ప మరిదేనికి పనికిరాడా..!?" మరింత ఆవేదనగా అన్నాడు వేంకటాచారి. దానికి అప్పల్నాయుడు చిన్నగా నవ్వుతూ టీగ్లాసు పక్కనబెట్టాడు. దాన్ని తీసుకుని గోవిందమ్మ లోపలికి వెళ్లిపోయింది. "నిజివేనయ్యా!... నువ్ సెప్పిందంతా ....నిజవే!..అందరూ నీలాగుంటే మరింకేటి మారాజులాగున్ను... అబొద్దూరు సరాబేటిసేసాడు!?..వస్తువులు సెయ్యమని ఇచ్చిన మొత్తం బంగారం తినిలేదేటి.!?" అన్నాడు అప్పల్నాయుడు.

ఆడివూసు..నాదగ్గరెత్తకు ...దొంగమాదజ్జేద్!!" కోపంగా అన్నాడు వేంకటాచారి. "అదేగదా...నాను అంతన్నాను. ఆడ్నిప్పుడు తిట్టినా..కొట్టినా ఇచ్చిన బంగారం, పోయిన పరువు తిరిగొస్తదా సెప్మీ!" అన్నాడు అప్పల్నాయుడు. "అలాగయితే...అలాంటి వెధవల వల్ల ఏ పాపమూ ఎరుగని మాలాటోల్లకె పనివ్వక పోతే మేవంతా ఏటయిపోవాలి. ఊర్లోని మనుషుల మీద...మంచితనం మీద ఆధారపడే మా బతుకులు ఏటవ్వాలి!? మేవంతా ఏం తిని బతకాలి!" వేంకటాచారి మాటల్లో ఆవేశంతోపాటు వాస్తవం ఉందని గ్రహించాడో ఏమోగానీ అనునయంగా ఇలా అన్నాడు అప్పల్నాయుడు.

"బలవంతుడి కావిడి బగమంతుడయినా మోత్తాడయ్యా..ఇక మనవెంత..? మన్న బతుకెంత!? ఈ ఇసయంలో ఎవలిమయినా ఏటి సెయ్యగలంసెప్పు.. అదీగాక పుట్టి.. బట్టకట్టిన పెతీమనిషికీ పరపతనేది ఉండాల... అది లేన్నాడు సంగంలో ఆడున్నా... సచ్చినట్టులెక్క!" అన్నాడు అప్పల్నాయుడు ఓ చారిత్రక సత్యం చెబుతున్నట్టుగా!

"అద్గదీ... మంచిమాటన్నావు మావా!"

తన ఆవేదనంతా బయటకు వెళ్లగక్కడంతో తేలికబడ్డాడు వేంకటాచారి. సొరుగులో నుంచి తాడును బయటకు తీసి గుండీ దగ్గర టంకం పెట్టి అతికించి అప్పల్నాయుడుకు అందిచ్చాడు.

"ఈ పెళ్లి వస్తువులు పనిమీద దింపుళ్లకనీ, తీగెలకనీ, చెక్కుల్లకనీ, మెరుగులకని ముమ్మారు రాజాం తిరిగి రావడానికే వాళ్లిచ్చిన మజూరీ సరిపోయింది. ఇందులో ఇంకేటి మిగులుతాదని అనుకోవాల!" మందరాడలో బస్సుదిగి ఇంటివైపు నడుస్తున్న వేంకటాచారి మనసులో బాధగా అనుకున్నాడు.

ఇంటికొచ్చి నిదానంగా భోజనం చేసి నడుం వాల్చి...

"పొందూరు సరాబు అప్పలాచారిని నువ్వెరుగుదువా.!?" అడిగాడు వేంకటాచారి. తెలుసన్నట్లుగా బదులిచ్చింది గోవిందమ్మ.

"పూసగింపురజం (దొంగబంగారం) కొన్నాడని రాజాంలోని స్టేషన్లో మూడురోజులు అతగాడ్ని ఈ మధ్య ఉంచీసారట. అక్కడ అందరూ అనుకుంటున్నారు!"

"అయ్యో!..అలాగా..! ఏం జరిగింది ఇంతకీ!"

"ఒకసారెప్పుడో పూసగింపురజం కొన్నాడట అప్పలాచారి. అదే అలవాటు మీద మళ్లీ పూసగాడు (దొంగ) వచ్చి అమ్మజూపితే ఈసారి కొనేదిలేదని కరాకండీగా... సెప్పీసాడట. అలా చెప్పడమే తప్పయిపోయింది. దాన్నాడు మనసులో పెట్టుకుని అప్పలాచారికే అమ్మేనని దుడ్డోల్లతో (పోలీసులతో) చెప్పడంతో అప్పలాచారిని స్టేషనుకు తీస్కెల్లిపోయారు!"

"ఆ...తర్వాత ఏవయ్యింది.!"

"ఏవవుద్ది!.. పోలీసోల్ల కాల్లావేళ్లా పడి..బతిమాలితే...భార్యాపిల్లల చెవిలోనివి, ముక్కులోనివి అమ్మగా కొంత... అప్పుచేయగా కొంత.. కలిపి రమారమి నలభై వేలు దాక డబ్బుకట్టి స్టేషన్నుంచి బయటపడ్డాడట...ఉదయం పలకరింపుకు ఆల్లింటికెల్లినపుడు ఏటనిజెప్పుతాం...ఆల ఏడుపులు!" అన్నాడు వేంకటాచారి.

"ఏదరామరి...అరతులమా!...పావుతులమా!..మూడుతులాలంటే మాటలా..!" అంది గోవిందమ్మ.

"మరేం..ఒక్క అతగానేకాదు..చాలామంది కంసాల్ల పరిస్థితి ఘోరంగా ఉంది. టౌన్ల సరాబు ఒంటిగా బతకగలిగే స్థితిలేదు. పెద్దపెద్ద డబ్బున్నోళ్లుపెట్టే జ్యూలరీ షాపుల్లో పన్చేయాలి. కేడియం పని చేస్తేగాని వాళ్లు పనివ్వరు. కేడియం పనిచేస్తూ పోతే కనుదృష్టికి ప్రమాదం...చేయకపోతే జీవనోపాధికి కష్టం...ముందు నుయ్యి వెనుక గొయ్యున్నట్టుగా ఉంది పరిస్థితి... ఇవి చాలవన్నట్లు మిషను పన్లొచ్చి...పనిదూరమై రోడ్డున పడ్డారు ఎంతోమంది. ఒక్కోసారి ఆలోచిస్తోంటే మన పిల్లలను ఈ వృత్తిలో దించడం కన్న కూలి పనికి పంపించడం మంచిదనిపిస్తోంది" స్వర్ణకారుల బతుకుల్లోని సాధకబాధకాల్ని తల్చుకుంటూ నిర్వేదంగా అన్నాడతను.

"పరిస్థితి ఇలాగే ఉంటే...కొన్నాళ్లకి కంసాలిపని చేసే సరాబులు కనిపించకపోయినా ఆశ్చర్యంలేదు" బాధగా అంది గోవిందమ్మ.

సాయంత్రమైంది...వేంకటాచారి సాలిపేటవెళ్లి వస్తువులను త్రినాధకు అందించాడు.

'నీ డబ్బుల్ని నీకు పువ్వుల్లో పెట్టి మూడు రోజుల్లో ఇచ్చేస్తానని' వాగ్దానం చేశాడు త్రినాధ. పెళ్లిరోజురాత్రి...వాళ్లింట్లోనే భోజనం చేసి....రామమందిరం దగ్గర మేళ తాళాలమధ్య తనవద్దకు విచ్చేసిన పెళ్లివారికి శతమానాన్ని అందించి ఇంటికి నడుచుకుంటూ తిరిగొచ్చేశాడు వేంకటాచారి.

డబ్బులు ఇవ్వడానికి త్రినాధ పెట్టిన మూడు రోజుల గడువు కాస్త మూడు నెలలు దాటినా చెల్లించలేదు. అమ్మకానికి పెట్టిన తన భూమికి సరయిన రేటు రావడానికి మరికొంత సమయం కావాలనేది అతిని వాదన!

కూతురు తొలి కాన్పు ఖర్చుల కోసమని అట్టి పెట్టిన డబ్బును కాస్త త్రినాధ బెత్తాయించిన పెళ్లి వస్తువుల కింద పెట్టవలసి రావడంతో వేంకటాచారికి పూర్తిగా సహనం చచ్చిపోయింది. ఒక రోజు పది మంది ముందు తన బాకీ తీర్చమని గట్టిగా నిలదీసి అడిగాడు. త్రినాధకు రోషం వచ్చింది. నోటికొచ్చినట్టు వేంకటాచారిని త్రినాధ దూషించడంతో అప్పటికే అక్కడ పోగయిన వారంతా అతన్ని వారించి దూరంగా తీసుకుపోయారు.

"రెప్పొద్దున్నలోగా నీ పన్నెండు వేలు తెచ్చి నీ ముఖాన కొడతాను...నీకెంత ధైర్యం ఉంటే పెద్ద మనుషుల ముందు నా పరువు తీస్తావు...?..నువ్వెలాగ ఊళ్లో బతగ్గలవో సూస్తాను....నాతోనే పెట్టుకుంటావా...?..కంసాల్నాకొడకా!"

కోపంతో ఊగిపోతూ అన్న త్రినాధ మాటలు వేంకటాచారి చెవుల్లో మార్మోగుతూ భయంతో రాత్రంతా నిద్ర లేకుండా చేశాయి.

అన్నట్టుగానే మరుసటిరోజు ఇద్దరు మనుషులను వెంటేసుకుని వేంకటాచారి ఇంటికి వచ్చాడు త్రినాధ. వాళ్లంతా పెద్ద మనుషులుగా చలామణి అవుతోన్న అతని మనుషులు!

బాకీ తీరుస్తాడని ఆశగా ఎదురుచూసిన వేంకటాచారి మరోసారి భంగపడ్డాడు. డబ్బు చెల్లించకుండానే వేంకటాచారిని ఇష్టమొచ్చినట్టుగా దుర్భాషలాడారు వచ్చినవాళ్లు!

"ఏంత్రా సరాబు !...ఒంటిల్లుగాడివి'...మేమేటి సేసినా నీకడిగే దిక్కులేదు. డబ్బివ్వడం లేటైందనంత మాత్రాన నువ్వింత గుండెలు తీసిన పని చేస్తావా? నీకు ఎంత ధైర్యం...? యేటి చూస్కొని నీ కింత యెడ పోత్రం...?సెప్పురా...సెప్పు" బలవంతుల రాజ్యం మరొకసారి పడగ విప్పి బలహీనుడిపై బుసలుకొట్టడంతో వేంకటాచారి బెదిరిపోయాడు. భయంతో వణికిపోయాడు. గోవిందమ్మకు ఇదంతా అయోమయంగా ఉంది. బేజారెత్తిపోయింది. వాళ్లు వెళ్లి పోయిన చాలా సేపటి వరకూ ఏడుపు ఆపలేదు.

ఏళ్లు గడిచినా కూడా వేంకటాచారి ఇంట్లో ఇదే సన్నివేశం...ఏ మార్పూ లేదు...అగౌరవమైన మాటలు విని విని వారిద్దరికీ అలవాటయిపోయింది. ఊళ్లో వారేకాదు చుట్టు పక్కల గ్రామాల వాళ్లు కూడా ఎవరెవరో రావడం...పరుషమైన మాటలతో హెచ్చరించడం...అప్పుడప్పుడు వెంకటాచారిపై చేయిచేసుకోవడం మామూలైంది.

పనివ్వకపోవడమే కాదు తనతో మాట్లాడటానికి కూడా అసహ్యించుకునే దుస్థితి ఊళ్లో దాపురించడంతో రోజుల తరబడి కుమిలి కుమిలి ఏడ్చాడు వేంకటాచారి. ఒక రోజు రాత్రి..ప్రాణ భయంతో పెళ్లాం పిల్లలతో సహా ఊరొదిలి పారిపోయాడు.

తెల్లవారేసరికి ఈ వార్త ఊరందరికీ తెలిసిపోయి అంతటా ఒకటే చర్చ!

కాని వేంకటాచారికి 'చిల్లంగి'(క్షుద్ర విద్య) తెలుసన్న విషయం కేవలం త్రినాధ అతని అనుచరులు కలిసి ఆడిన నాటకమనే నిజం మాత్రం ఊర్లో ఎవరికీ తెలియదు!

తెలుసుకుందామా..!

డా॥ కాకర్లమూడి విజయ్

మండే ఎండలను తట్టుకోలేక ఎన్నాళ్లనుంచో ఎదురు చూస్తున్న వర్షాలు వచ్చేసినట్టే. చెప్పాపెట్టకుండా అప్పుడప్పుడు చప్పుడు చేసుకుంటూ వచ్చి, వచ్చీగా తడిపేసి వెళ్లే వానంటే చాలమందికి ఇష్టం. ఓ అరగంట కురిసి పోయే వర్షం బాగానే ఉంటుంది. కానీ రోజుల తరబడి ఉండిపోయే ముసురు అట్టే నచ్చదు ఎవ్వరికీ! వర్షాలతో ప్రకృతి వార్షిక స్నానం చేస్తుంది. కొత్త అందాలను సంతరించుకుంటుంది. స్వచ్ఛంగా సేదతీరుతుంది. ప్రకృతి ఒడిలోని జీవులు రాబోయే వర్షాలకు ఎప్పటినుండో సిద్ధమైపోతాయి. తమ సరుకులు, సరంజామాలు వర్షానికి తడవకుండా జాగ్రత్తపడతాయి. పక్షులూ, జంతువులూ కొత్త గూళ్లు చేసుకుంటాయి. మొత్తానికి వర్షం మొత్తం జీవాలను అప్రమత్తం చేస్తుంది. మరి మనం? మనం కూడా కాస్త జాగ్రత్తపడితే వర్షాకాలాన్ని ఆనందంగా ఆస్వాదించవచ్చు. ఆ జాగ్రత్తలేంటో చెప్పేసుకుందాం.



వర్షాకాలంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి...!

వర్షం అనగానే ముందుగా స్ఫురించేది తడి. త్వరగా ఆరని తడి ఎప్పుడూ సమస్యే. కాబట్టి మనం ముందుగా తీసుకోవలసిన ముందు జాగ్రత్త తడి గురించే. వర్షంలో తడవడం తప్పు కాదు. అదేదో చేయకూడని పనీ కాదు. పైగా అందరూ అనుకునేటట్టు హానికరమూ కాదు (ఇంకా మనదేశంలో ఆమ్ల వర్షాలు కురవడం లేదు కాబట్టి). చాలా సార్లు మనం అయిష్టంగానే అయినా తడిచిపోతుంటాం.

బట్టలు, తల తడిస్తే...

కొంతమంది సరదాకే తడుస్తారనుకోండి...ఏదేమైనా తడిచిన తరువాత తడి ఆరబెట్టుకోవడం ముఖ్యం. బట్టలు తడిస్తే వాటంతటవే ఆరేవరకు అలాగే వుంచకూడదు. అలాగే పూర్తిగా తడిచిన వెంట్రుకలు కూడా వాటంతట అవే ఆరేవరకు వేచి చూడకూడదు. పొడిబట్టతో వీలైనంతవరకూ తడి తుడవాలి. ప్రతి నీటి అణువూ శరీరంపై ఆవిర్వడానికి బోలెడు వేడి (శరీరంలోనిది) ఖర్చవుతుంది. అందువల్ల శరీరం చల్లగా అయ్యే ప్రమాదం ఉంది. అటువంటి సమయంలోనే అవకాశవాదులైన సూక్ష్మక్రిములు సునాయాసంగా శరీరంలో చేరి, దాడి చేస్తాయి. తడిచిన శరీరాన్ని త్వరగా తుడవడం వల్ల ఫంగస్ వంటి సూక్ష్మ జీవుల దుష్ప్రభావం నుండి తప్పించుకోవచ్చు. చిన్న పిల్లల విషయంలో మరీ అప్రమత్తంగా వుండాలి. ఈ జాగ్రత్త తీసుకోగలిగితే వారిని వానలో కేరింతలు కొట్టనివ్వండి మీరూ వారితో



చేరిపోండి. అయినా ఇబ్బంది లేదు. అయితే అతి సర్వత్రా వర్జయేత్ అన్నది గుర్తుపెట్టుకోండి. అందుకే రెయిన్‌కోట్లు, గొడుగులూ వాడండి.

వర్షాకాలంలో ముందుగా ప్రభావితమయ్యేది మన చర్మమూ, వెంట్రుకలూ. ఇవి అస్సలు తడిగా వుండకూడదు. మరీ ముఖ్యంగా చంకల్లో, గజ్జల్లో, కాలి వేళ్ల మధ్య కచ్చితంగా పొడిగా ఉండేలా చూసుకోవాలి. మరో మాట - వర్షాకాలంలో సాధ్యమైనంతవరకూ టాల్కం పౌడర్ వాడకం తగ్గించాలి. తడిచిన బూట్లు విడవకుండా చాలాసేపు ఉంచుకోకూడదు. ఒకవేళ అలా చేశామూ అంటే కోరి ఇన్‌ఫెక్షన్లను తెచ్చుకోవడమే అవుతుంది. స్కూలు పిల్లలు తడిచి స్కూలుకి వెళ్తే మళ్లీ సాయంత్రం వరకూ అలాగే ఉండాల్సి వస్తుంది. కాబట్టి శరీరం, తల తడవకుండా ఎంత జాగ్రత్త తీసుకుంటామో ... కాళ్లు, ప్రత్యేకించి బూట్లున్న కాళ్ళు తడవకుండా జాగ్రత్త పడాలి. ఒకవేళ తడిచి వచ్చినా, తడిచి, ఆరి, ఇంటికి వచ్చినా తప్పకుండా గోరు వెచ్చని నీటితో తలారా స్నానం చేయాలి. తడిచిన దుస్తులు, సాక్సులు, లోదుస్తులు శుభ్రంగా పిండి, బాగా ఆరబెట్టాలి. అవి పూర్తిగా ఆరేవరకూ తిరిగి వేసుకోకూడదు. వర్షాకాలంలో బట్టలు త్వరగా ఆరవు కాబట్టి సాధ్యమైనంతవరకూ తడవకుండా చూసుకోవాలి. బట్టలు తడిపి, అవి సరిగ్గా ఆరకపోతే చలి వాసన (తేమకి సూక్ష్మజీవులు బట్టలపై కూడా పేరుకుపోవడం వల్ల వచ్చే వాసన)తో పాటు అటువంటి బట్టలు ఇంటి లోపల ఆరవేయడంతో సూక్ష్మజీవుల ప్రభావం ఆ గదిలో కూడా వ్యాపిస్తుంది. బట్టల్ని బాగా పిండి ఆరవేయడం మంచిది. వాషింగ్ మిషన్ ఉన్న వాళ్లు 'డ్రయర్'ను ఉపయోగించవచ్చు. స్కూలు డ్రస్సుల వంటి అత్యవసరమైన వాటిని - కాస్త తేమగా ఉంటే ఇస్త్రీ చేసి వాడవచ్చు.

చర్మం, దుస్తుల లాగే వర్షాకాలపు జాగ్రత్తలు వెంట్రుకలకీ వర్తిస్తాయి. వర్షంలో తడిచిన తల చిరాకు కలిగించడమే కాదు- అలాగే సరిగా శుభ్రం చేసుకోకుండా వదిలేస్తే చుండ్రు వచ్చే ప్రమాదముంది. చుండ్రు రావడానికి కొన్ని రోజులు పట్టవచ్చుగానీ జలుబు, దగ్గు, కొన్ని సందర్భాల్లో లంగ్ సమస్యలు కూడా వెంటనే వచ్చే అవకాశం ఉంది. ఇవి చిన్న పిల్లల్లో మరింత త్వరగా కనిపించవచ్చు. అందువల్ల వీలైనంత వరకూ తడిచిన వెంటనే పూర్తిగా ఆరబెట్టడం ముఖ్యం. వీలైతే తలస్నానం చేయడం మంచిది.

వాన నీటితో రోడ్లు నిండిపోయినప్పుడు...

శరీరాన్ని క్షేమంగా చూసుకుని, మనం ఉండే పరిసరాలను పట్టించుకోకపోతే కూడా మనకే నష్టం. కాబట్టి ఇంటిని కూడా వర్షాకాలపు జాగ్రత్తల లిస్టులో చేర్చాలి. గదులను తడి కాళ్లతో తిరిగితే కుదరదు. శుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. ఫర్నీచర్, పుస్తకాలు వంటివి తడవకుండా చూసుకోవాలి. వర్షపు నీరు నిలవకుండా ముందే జాగ్రత్త వహించాలి. వీలైనంత వరకూ వర్షపు నీరు నేలలో ఇంకిపోయేలా ఇంకుడు గుంతలు తీసుకోవాలి. రోడ్డు మీద డ్రైనేజీ మూతలూ, ఏవైనా గుంతలూ ఉంటే వాటి దగ్గర జాగ్రత్త అవసరం- తొందరలో వాటిలో జారిపోవచ్చు. పైగా వర్షాలు

పడినప్పుడు డ్రైనేజీ మూతలు సరిగా వున్నాయో లేవో మనకు తెలీదు కాబట్టి నీరు తగ్గేవరకూ బటయకు వెళ్లకపోవడం మంచిది.

కరెంటు పోయినప్పుడు...

వర్షం కురుస్తుంటే మన దగ్గర విద్యుత్ సరఫరా నలిపివేయడం సాధారణంగా జరుగుతుంటుంది. అది ఒకరకంగా విద్యుత్ శాఖ వారి ముందు జాగ్రత్త చర్యే. అయితే మనం చేయాల్సిందేంటంటే - అలా కరెంటు పోయిన తరువాత టీవీ, ఫ్రిజ్, మోటర్, మిక్సీ, లైట్ల స్విచ్‌లు ఆఫ్ చేసి పెట్టాలి. మనం ఎక్కువగా వుండే గదిలో జీరో క్యాండిల్ బల్బు ఒకటి వేసుకుంటే సరిపోతుంది. కరెంట్ మళ్లీ వచ్చినప్పుడు వోల్టేజి సమస్యలు వచ్చి నష్టం వాటిల్లకుండా ఈ జాగ్రత్త అన్నమాట.

పిడుగులు పడినప్పుడు...

కొన్నిసార్లు వర్షం భీకరమైన ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వస్తుంటుంది. అటువంటప్పుడు బయట వున్నామనుకోండి... అప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద, హోర్డింగుల దగ్గర 'తల దాచుకోవడం' మంచిది కాదు. ఇంట్లో ఉంటే, ఉరుములు వస్తున్నపుడు కంప్యూటర్, టీవీ, ఫ్రిజ్ వంటివి ప్లగ్‌లు తీసి వేయడం శ్రేయస్కరం- కేబుల్ కూడా టీవీ నుండి తీసెయ్యాలి. సాధ్యమైనంత వరకూ ఫోన్లు వాడకూడదు.

వాహనాలు తడిస్తే...

ఇక వాహనాల విషయం. వర్షం వాహనాలకు శత్రువు. శరీరాన్ని పొడిగా ఉంచుకోకపోతే జరిగే నష్టం వంటిదే వాహనాలకు జరుగుతుంది. అందుచేత వర్షంలో తడిసి వచ్చిన వాహనాన్ని పొడిగా తడుచుకోవడం మంచిది. వేగంగా వెళ్తే తడి రోడ్డుపై స్కిడ్ అయ్యే అవకాశం ఉంది, తెలియని గుంతల్లో పడే ప్రమాదముంది. కాబట్టి నీటి ప్రవాహం ఆగిన తరువాత వెళ్లడం, నెమ్మదిగా వెళ్లడమూ తప్పనిసరి. అసలు ఇంటినుంచి బయలు దేరేటపుడే వర్షం వస్తుందనిపిస్తే ప్రజారవాణాను వాడటం మేలు.

పారిశుధ్యం ముఖ్యం

వానాకాలంలో పారిశుధ్యం, పరిశుభ్రత చాలా కీలకమైనవి.

ఈగలు, దోమలతో పాటు కనిపించని జీవులెన్నో మనపై పొంచి ఉంటాయి. అనేక వ్యాధుల్ని వ్యాపింపజేస్తాయి. పైగా ఆహార పదార్థాలను ఎక్కడ బడితే అక్కడ పడవెయ్యడం, వాటిపై మూతలు ఉంచక పోవడం, చెత్త వేసిన డబ్బాను సరిగా మూయకపోవడం వంటి అలవాట్లు మనకే నష్టం. మలేరియా నుండి డయేరియా వరకు అన్ని రకాల వ్యాధులు ఈ కాలంలో విజృంభిస్తాయి. మనం తగు జాగ్రత్తలు తీసుకుంటే అవి మనల్ని ఏమీ చేయలేవు. ఆహారపదార్థాలన్నీ ఎప్పటికప్పుడు

ఇలా చేస్తారుగా!

- భోజనం వేడిగా ఉండేలా చూసుకోండి.
- కాచి, చల్లార్చిన నీటిని తాగండి
- బయట చిరుతిళ్లు, శీతల పానీయాలు, పళ్లరసాలు తీసుకోవద్దు.
- ఎక్కువ సేపు తడిచిన బట్టలతో ఉండవద్దు.
- తడిచిన తల బాగా ఆరేలా తుడుచుకోండి.
- జలుబు, దగ్గు, జ్వరం సామాన్యంగానే వచ్చినా డాక్టర్ సలహా మేరకు మందులు వాడండి.
- మలేరియా, జాండిస్, డయేరియా, వంటి వ్యాధులు పొంచి ఉంటాయి. కాబట్టి వాటిని వ్యాప్తి చేసే ఈగలు, దోమలు లేకుండా చూసుకోండి.
- ఇంటి ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోండి.
- రోడ్డు మీద పారే వాన నీటి (వాస్తవానికి ఇందులో మురుగు నీరు కలుస్తుంది) లోకి వెళ్లకండి. తప్పని పరిస్థితుల్లో ఆ నీళ్లలోనే ఇంటికి వచ్చినా బాగా శుభ్రపరచుకోండి.



తాజాగా, వేడిగా వండుకోవడం ఉత్తమం. ఇంటిల్లిపాదీ ఒకే సమయంలో భోజనం చేయడం వల్ల వేడి పదార్థాలను వేడిగానే తినే అవకాశముంది. బయటి నుంచి 'వండిన' పదార్థాలను తీసుకోవడం తగ్గించాలి. తోపుడుబండ్లపై అమ్మే పానీపూరీ, స్వీట్లు, ఐస్‌క్రీములు ఈ కాలంలో నిషేధించుకోవాలి. పండ్లరసాలు కూడా బయట చేసినవి తీసుకోకూడదు. వీటి ద్వారా వ్యాధుల వ్యాప్తి సులభంగా, వేగంగా జరుగుతుంది. కాబట్టి తాగునీటిపై తగు జాగ్రత్త అవసరం. ఎంత 'ఫిల్టర్' చేసినా సూక్ష్మజీవులను నిర్మూలించలేం. కాబట్టి కాచి, చల్లార్చిన నీటిని తాగడం మంచిది. సాధ్యమైనంత వరకూ వేడి ద్రవాలు సేవించడం ఉత్తమం. వాతావరణం చల్లగా, చినుకులు పడుతూ చలిగా ఉంటే మనలో చాలామందికి వేయించిన పదార్థాలు వేడిగా తినడం ఇష్టం. ఈ చిరుతిళ్లు అప్పటికి మజాగానే ఉన్నా మనకి తెలియకుండానే చాలా నూనెను తినేస్తాం. ఈ కార్యక్రమం రాబోయే శీతాకాలం వరకూ కొనసాగుతుంది. ఓ ఆర్నెల్ల పాటు అవసరమైన దానికంటే అధికంగా నూనె, పిండి తింటే ఏమౌతుందో మనం ఊహించుకోలేనిది కాదు. కాబట్టి ఈ విషయంలోనూ నియంత్రణ అవసరమే.

ప్రయోజకుడు

బావ : మా పెద్దోడు గొప్ప ప్రయోజకుడవుతాడు

బావమర్ది: ఎలా చెప్పగలుగుతున్నావు బావా?

బావ : నేను కోడిగుడ్లు బొమ్మలు వేసి చూపిస్తే... వాడు కోడిగుడ్లకు ఈకలు కూడా వేసి చూపించాడు!!

అభిమానం



(దారినపోతూ ఒక సెలూన్‌షాప్ దగ్గర ఆగి సిన్మాతారల స్టైల్స్ వగైరా కటింగ్స్ మా ప్రత్యేకత అనే బోర్డు చదివాక)

దానయ్య : నాకు శోభన్‌బాబు క్రాఫ్, రావుగోపాలరావు రెండు చెంపల తమ్మెలు ఉండాలి. అలా వేయాలి

క్షురకుడు : ఐతే మీరు ముందుగా శోభన్‌బాబు పాట ఒకటి పాడి వినిపించండి! ఆపైన రాజబాబు జోక్ ఒకటి చెప్పండి!! ఆ పైన రాజగోపాల్‌రావు డైలాగ్స్ వినిపించండి! అప్పుడు మీరు కోరినట్టు చేస్తా.

మరుపు



గోపాల్ : ఏమిటి రామయ్యగారూ బ్యాగ్‌లో రెండు గొడుగులు పెట్టుకొచ్చారు ఎందుకు ?

రామయ్య : ఒక గొడుగు మర్చిపోయినా ఇంకోటి ఉంటుంది కదా అందుకే!

జె.సుధాకర్ పట్నాయక్,
కాకినాడ, తూ.గో.జిల్లా

సీరియల్

మూలం : **బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)**

తెలుగు సేత: **ముక్తవరం పార్ధసారథి**

జరిగినకథ

చివరికి, ఒప్పందంలోని షరతులు, బాధ్యతలను గుర్తించిన ప్రభుత్వం భూమిని తిరిగి పోంకాలకు ఇవ్వడానికి బదులు దొంగతనాలు, హత్యలకు పరిహారంగా కొద్దిగా డబ్బు సర్దుబాటు చేస్తానంది. చివరికి, 1876లో కస్టర్ పరాజయంతో ఇతర తెగలతోపాటు పోంకాలను కూడా ఇండియన్ టెరిటరీకి తరలించడానికి నిర్ణయించింది. నిజానికి పోంకాలు కస్టర్‌ను ఎప్పుడూ ఎదిరించలేదు. ఇతర తెగల "నేరాలకు" వీళ్లు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. వాషింగ్టన్‌లో ఒక అధికారి, వీళ్ల తరలింపుకు అయ్యే ఖర్చుకు లెక్కలు చూపి 25,000 డాలర్లు జేబులో వేసుకున్నాడు.

అమెరికన్ డేగ

58వ భాగం

తెల్లవారి మా ప్రయాణం కొనసాగింది. "షికాస్కా రివర్ కూడా చూద్దాం" అన్నాడతడు.

"మిత్రుడా, చూడటానికేమీ మిగల్లేదు. మంచి భూములన్నీ మీరు తీసుకున్నారు. పచ్చనాకు మొలకెత్తని బీడు భూముల్ని మాకిచ్చారు. మనం వీలైనంత త్వరగా గ్రేట్ ఫాదర్ నగరానికి పోదాం. ఆయనకే చెప్పుకుంటాం మా కష్టాలు" అని కోపంగానే చెప్పానతనితో.

"మాకు నచ్చిన చోటే రిజర్వేషన్ ఏర్పాటు చేస్తాం. మరికొన్ని ప్రాంతలు కూడా చూద్దాం" అన్నాడతను.

"నేను చూడను. గ్రేట్ ఫాదర్‌ను చూపించడం ఇష్టం లేకపోతే, నేను వచ్చిన చోటికే వెళ్ళిపోతాను" అన్నాను.

"నేను చెప్పినట్లు నువ్వు నడుచుకోవాల్సిందే. గ్రేట్ ఫాదర్ నిన్ను చూడడు. మళ్ళీ నీ ప్రాంతానికి తిరిగి వెళ్లటానికి కూడా వీల్లేదు. నా వెంటరా"

"ఇన్ని అబద్ధాలాడితే ఎలా? గ్రేట్ ఫాదర్ ఆహ్వానించాడనీ నువ్వే అంటావు. ఆయన నన్ను చూడదనీ నువ్వే అంటావు. తిరిగి వెళ్లటానికీ వీల్లేదంటావు. మా భూమి తీసుకున్నందుకు డబ్బులిప్పిస్తామన్నారుగా.. అవన్నా ఇప్పించండి" అంటూ ప్రాధేయపడ్డాను.

అలా, దేశం కాని దేశంలో, వైట్ ఈగిల్, స్టాండింగ్ బేర్, బిగ్ ఎల్క్ ఇతర పోంకా నాయకులు, జేబులో డబ్బుల్లేక, ఎక్కడికి ఎలా వెళ్లాలో తెలియక తల పట్టుక్కూచున్నారు. ఇన్‌స్పెక్టర్ కెంబుల్ చెప్పినట్లు వినటం తప్ప చెయ్యగలిగిందేమీ లేదు. అది "మూన్ వెన్ ది డక్స్ కం బ్యాక్ అండ్ హైడ్" సీజన్. కాన్సాస్, నెబ్రాస్కా మైదానాలు మంచు దుప్పటి కప్పుకున్నాయి. కాలినడకన మైళ్లు నడవాలి. అందరి దగ్గరా ఒక్కొక్క బ్లాంకెట్ తప్ప మరేమీ లేదు. దారిలో రిజర్వేషన్లలో వుంటున్న తమ మిత్రులు 'ఓటో'లు, 'ఓమహా'లు ఆదుకుని భోజనం పెట్టకపోతే, సజీవంగా ఉండేవాళ్లు కారు.

నలభై రోజుల తర్వాత అందరూ నియోబ్రారా చేరుకున్నారు. అప్పటికే ఇన్‌స్పెక్టర్ కెంబుల్ (అతడు రైల్లో వెనక్కి వచ్చాడు) అక్కడున్నాడు. వైట్ ఈగిల్ కథనం ప్రకారం.. "ఇది మీ స్థలం కాదు సార్. వెళ్లిపోండి" అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"నడిచి నడిచి అలసిపోయాను. ఇప్పుడెక్కడికీ కదల్లేం".

"గ్రేట్ ఫాదర్ ఆజ్ఞ ప్రకారం మీరు తక్షణమే ఇండియన్ టెరిటరీకి వెళ్లిపోవాలి."

సంధి షరతుల్లో అలా రాసి లేదన్నారు ఇండియన్లు. తదుపరి ఆదేశాల కోసం కెంబుల్ వాషింగటన్‌కెళ్లి కమిషనర్ ఆఫ్ ఇండియన్ అఫెయిర్స్‌కు పరిస్థితి వివరించాడు. కమిషనర్‌గారు, సెక్రటరీ ఆఫ్ ది ఇంటీరియర్ (షర్జ్) సలహా అడిగాడు. షర్జ్ వెళ్లి షెర్మాన్ వద్ద మొరపెట్టుకున్నాడు. సైనిక బలం ఉపయోగించి పోంకాలను తరలించనున్నాడు జనరల్. బిగ్ ఐస్ షర్జ్ కోరిక కూడా అదే.

ఏప్రిల్‌లో నియోబ్రారాకు తిరిగొచ్చిన కెంబుల్, బెదిరించి, భయపెట్టి 170 మంది పోంకాలను ఇండియన్ టెరిటరీకి నడవమన్నాడు. నాయకులెవరూ ప్రయాణానికి ఇష్టపడలేదు. నిరసన తెలియజేసిన స్టాండింగ్ బేర్‌ను అరెస్టు చేసి ఫోర్ట్ రాండాల్‌లో బంధించారు. ఆ తరువాత కొద్దిరోజులకే కొత్త ఏజెంటుగా ఇ.ఎ హోవార్డు బాధ్యతలు స్వీకరించి స్టాండింగ్ బేర్‌ను విడుదల చేశాడు.

తమను తరలించే హక్కు ప్రభుత్వానికి లేదని నాయకులకు తెలుసు. "మీ అభిప్రాయాలతో నాకు సంబంధం లేదు. శాంతియుతంగా అందర్నీ ఇండియన్ టెరిటరీకి తీసుకెళ్లటమే నా డ్యూటీ" అన్నాడు హోవర్డ్. నాలుగు గంటల పాటు సమావేశం జరిగింది. సమస్య పరిష్కారం కాలేదు. "నా మాట వినకపోతే బల ప్రయోగం తప్పదు" అని హెచ్చరించాడు ఏజెంటు.

అప్పటికే అతని సైన్యం వచ్చి పోంకా గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసుకుంది. అంటే ఇంక సమావేశాలు, చర్చలు ఉండవు. "తుపాకులు, బాయ్‌నెట్లు రెడీగా వున్నాయి. ఏ క్షణంలోనైనా పేలవచ్చు"అని ఆనాటి పరిస్థితిని గుర్తుచేసుకున్నాడు స్టాండింగ్ బేర్.

గత్యంతరం లేదు. ఇండియన్ టెరిటరీ వైపు ప్రయాణం ప్రారంభించాడు. ఆ రోజు మే 21, 1877. "వాళ్లకు మేము పశువుల మందకన్నా ఎక్కువేం కాదు. నియోబ్రారా నుండి ప్లాట్ నది వరకు మమ్మల్ని నిర్విరామంగా నడిపించారు" అన్నాడు వైట్ ఈగిల్.

ఆ 50 రోజుల ప్రయాణం గురించి ఏజెంట్ హోవర్డ్ తన డైరీలో చాలా విషయాలు రాసుకున్నాడు. ఒక ఉదయం తుఫానొచ్చి నియోబ్రారా నది పొంగింది. కొందరు సైనికులు గుర్రాలతో సహా కొట్టుకుపోయారు. ఎదుటి మనిషి ప్రమాదంలో ఉంటే రక్షించే స్వభావం ఉన్న పోంకాలు, తమ ప్రాణాలకు తెగించి వారిని ఒడ్డుకు చేర్చారు. మరుసటి రోజు ఒక శిశువు మరణించింది. సమాధి చేయడం కోసం వాళ్లు ప్రయాణం ఆపి ప్రార్థన చేస్తూ గడిపారు. మే 23 నాడు మరోసారి ఉరుము, పిడుగులతో వర్షం కురిసింది. అందరూ తడిసి ముద్దయ్యారు. మరో శిశువు మరణించింది. ఆ రాత్రి చాలా మంది పోంకాలు కూడా అస్వస్థతకు గురయ్యారు. ఈ ప్రకృతి భీభత్సంలో వంతెనలు కొట్టుకుపోగా నది ఈది ఆ దరి చేరాల్సి వచ్చింది. చలి తీవ్రత పెరిగింది. మే 23, నాడు రోజంతా వర్షం కురిసింది. చలి మంటలు వేసుకోవడానికి ఎండు

కలప దొరకలేదు.

మే 27 నాటికి పోంకాలలో అధికులు రోగాల భారిన పడ్డారు. స్టాండింగ్ బేర్ కూతురు "ప్రెయిరీ ఫ్లవర్"కు న్యుమోనియా వచ్చింది. మరుసటి రోజు మళ్లీ వర్షం. తుఫాను. నడుము లోతు నీళ్లలో ప్రయాణం అసాధ్యమని తేలింది.

అది "హార్ట్ వెదర్ బిగిన్స్ మూన్" సీజన్. రోజూ ఎడతెరపి లేని వర్షమే. జూన్ 6నాడు ప్రెయిరీ ఫ్లవర్ మరణించింది. నిబ్రాస్కాలోని మిల్‌ఫోర్డ్ వద్ద స్టాండింగ్ బేర్ తన కూతురికి క్రైస్తవ ఆచారం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాడు. "నాగరికత అంటే ఇది. ఆటవికులైన ఇండియన్లు తెల్లవాళ్ల సంస్కృతీ, సంప్రదాయాలను ఆహ్వానిస్తున్నారనడానికి ఇదే నిదర్శనం" అంటూ గర్వంగా ప్రకటించాడు హోవార్డ్.

ఆ రాత్రి పోంకాల్ క్యాంపును మరొక టోర్నడో (తుఫాను) తాకింది. గాలి ఉధృతికి గుడారాలు ఎగిరిపోయాయి. బళ్ళు, వ్యాగన్లు తలకిందులయ్యాయి. జనం వందలాది అడుగుల దూరం కొట్టుకుపోయారు. అనేకులు తీవ్రంగా గాయపడ్డారు. మరునాడు మరొక శిశువు మరణించింది.

జూన్ 14 నాడు పోంకాలు, ఓటో రిజర్వేషన్ చేరుకున్నారు. తన సోదరుల దీన స్థితిని చూసి ఓటోలు వాళ్లకు భోజనం, కొన్ని గుర్రాలు కూడా ఇచ్చారు. నదులన్నీ పొంగుతున్నాయి. ప్రయాణం అసాధ్యం. మూడు రోజులు నిరీక్షించినా పరిస్థితిలో మార్పు లేదు. అందరూ ఏదో జబ్బుతో బాధపడుతూనే ఉన్నారు. మొదట లిటిల్ కాటన్ హుడ్ మరణించాడు. అతన్ని కాన్సాస్‌లోని బ్లూ వాటర్‌లో ఖననం చేశారు.

జూన్ 24 వరకు పోంకాలలో ఆరోగ్యంగా వున్నవాడు ఒక్కడూ మిగల్లేదు. మాన్‌హటన్ (కాన్సాస్) నుండి ఒక వైద్యుణ్ణి పిలిపించాడు హోవార్డు. అయినా మరునాడు మరో ఇద్దరు స్త్రీలు మరణించారు. వాళ్లకు కూడా క్రైస్తవ పద్ధతిలో అంత్యక్రియలు ఏర్పాటు చేశాడు.

అప్పటికి "మిడిల్ ఆఫ్ ది సమ్మర్ మూన్" ప్రవేశించింది. బఫెలో తెగకు చెందిన ఒక నాయకుని కుమారుడు కూడా అనారోగ్యంతో మరణించడంతో బఫెలో ట్రాక్ అనబడే ఒక పోంకా వైట్ ఈగిల్ మీద దాడి చేశాడు. తమ కష్టాలన్నిటికీ అతడే కారణమని చాలా మంది యువకులు కూడా నమ్మారు. ఉత్తరంగా ఉన్న మహా రిజర్వేషన్‌కు వెళ్లిపోవాలని బఫెలో ట్రాక్‌ను బహిష్కరించాడు హోవార్డ్. పోంకాలందరికీ కావాల్సింది అదే. నేరం చేస్తే ఓ మహా సోదరుల వద్దకు వెళ్లిపోవచ్చన్నమాట.

వేసవి ఎండలతో, ఈగలు, దోమలు విజృంభించాయి. ఎట్టకేలకు జులై 9 నాడు కుండపోత వర్షంలో, క్వాపా రిజర్వేషన్‌ను చేరుకున్నారు పోంకాలు. అక్కడి వాతావరణ పరిస్థితులను ఇండియన్లు తట్టుకోలేరని హోవార్డుకు తెలుసు. "త్వరలో మలేరియా వ్యాపించి మూకుమ్మడి మరణాలు సంభవించొచ్చు. వాళ్లను దకోటా(ఇండియన్ టెరిటరీ)కి తరలించకపోవడమే శ్రేయస్కరం" అంటూ వాషింగ్‌టన్ ఒక రిపోర్టు కూడా పంపించాడు.

ఉన్నతాధికారులు అతని నివేదికను బుట్టదాఖలు చేశారు. త్వరలోనే భయపడినదంతా



స్టాండింగ్ బేర్ నాయకత్వంలోని పోంకాలను ఇండియన్ టెరిటరీకే పరిమితం చేయాలని బిగ్ ఐస్ షెర్జ్ ప్రయత్నించాడు. చివరికి, మార్చి నెలలో నెబ్రాస్కాలోని ఓమహాలో ఉన్న త్రీస్టార్ క్రూక్‌కు ఒక సందేశం పంపించాడు. దాని సారాంశం "రిజర్వేషన్లలో లేని ఇండియన్లందరినీ తక్షణమే అరెస్టు చేయడానికి అదనపు బలాలు కావాలి. వార్ డిపార్ట్‌మెంటుకు టెలిగ్రాం పంపి, సైనికుల కోసం అభ్యర్థించండి". క్రూక్ వ్యూహం కూడా అదే. వెంటనే ఓమహాకు తన దళాల్లో ఒక దాన్ని పంపించాడు. స్టాండింగ్‌బేర్‌ను ఇతర పోంకాలను అరెస్టుచేసి ఫోర్టు ఓమహాకు తీసుకొచ్చి జైల్లో పెట్టారు.

జరిగింది. మాడాక్స్, నెజ్‌పెర్స్, ఉత్తర షెయెనీల లాగే పోంకా తెగ కూడా అంతరించింది. ఇండియన్ టెరిటరీకి తరలించబడ్డ ఇండియన్లెవరూ ఎక్కువ కాలం జీవించలేదు. అక్కడ మరణించిన అధికులకు క్రిస్టియన్ మతాచారాల ప్రకారం అంత్యక్రియలు మాత్రం జరిపించాడు హోవార్డు.

1878లో ఇండియన్లకు, అర్కాన్సా నది పశ్చిమతీరాన కొత్త రిజర్వేషన్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం. మిగిలిన పోంకాలు సుమారు 150 మైళ్లు నడిచి గమ్యస్థానమైతే చేరుకున్నారు కానీ అక్కడ ఏజెంటును నియమించలేదు ప్రభుత్వం. వీరి ఖర్చులకు, భోజనాలకు అవసరమైన నిధులు కూడా కేటాయించలేదు. "ఇక్కడ వసతి సౌకర్యం బాగానే ఉంది. కానీ నిర్వహణాధికారి లేకపోవడం వల్ల అనాథల్లా గడిపాం. వేసవిలో మళ్లీ రోగాలు ప్రబలి మృత్యువాత పడ్డారు. నలుగురు నడిచే దారిలో మొలచిన గడ్డి లాగైంది మా బతుకు. మళ్లీ చలి కాలం వచ్చింది. మరింత మంది మరణించారు" అంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు వైట్ ఈగిల్.

అలా మరణించిన వారిలో స్టాండింగ్ బేర్ పెద్ద కుమారుడు కూడా వున్నాడు. వాడే నాకు మిగిలిన సంతానం. "నాన్నా, నేను మరణించిన తరువాత స్విఫ్ట్ రన్నింగ్ వాటర్ వద్ద మన పూర్వీకుల పక్కనే నన్ను సమాధి చేయాలి" అని కోరాడు. నియోబ్రారా మన మాతృదేశం. వాడు కళ్లు మూశాక, ఒక శవపేటికలో పెట్టుకుని ఉత్తర దిశగా ప్రయాణం ప్రారంభించాం".

శవయాత్రలో 66మంది పోంకాలు పాల్గొన్నారు. ఇంచుమించు అందరూ స్టాండింగ్‌బేర్ వంశీకులే. అది "స్నో థాస్ మూన్" సీజన్. అంటే జనవరి 1879. రెండు బలిష్టమైన గుర్రాలు వాగన్‌ను లాగుతున్నాయి (ఉత్తరాన, ఉల్‌నైఫ్ నాయకత్వంలో షెయెనీలు స్వేచ్ఛ కోసం ఫోర్ట్ రాబిన్‌సన్ వద్ద అంతిమపోరాటం చేస్తున్నారు). ఒక రకంగా స్టాండింగ్ బేర్ ప్రయాణమెప్పుడూ ఆగలేదు. మొదట 100 మైళ్లు నడిచి ఓమహా చేరుకున్నాడు. కొద్ది రోజుల్లోనే ఉత్తర దిశగా మళ్లీ ప్రస్థానం మొదలైంది.

స్టాండింగ్ బేర్ నాయకత్వంలోని పోంకాలను ఇండియన్ టెరిటరీకే పరిమితం చేయాలని బిగ్ ఐస్ షెర్జ్ ప్రయత్నించాడు. చివరికి, మార్చి నెలలో నెబ్రాస్కాలోని ఓమహాలో ఉన్న త్రీస్టార్ క్రూక్‌కు ఒక సందేశం పంపించాడు. దాని సారాంశం "రిజర్వేషన్లలో లేని ఇండియన్లందరినీ తక్షణమే అరెస్టు చేయడానికి అదనపు బలాలు కావాలి. వార్ డిపార్ట్‌మెంటుకు టెలిగ్రాం పంపి, సైనికుల కోసం అభ్యర్థించండి". క్రూక్ వ్యూహం కూడా అదే. వెంటనే ఓమహాకు తన దళాల్లో ఒక దాన్ని పంపించాడు. స్టాండింగ్‌బేర్‌ను ఇతర పోంకాలను అరెస్టుచేసి ఫోర్టు ఓమహాకు తీసుకొచ్చి జైల్లో పెట్టారు.

త్రీస్టార్ క్రూక్‌కు ఇండియన్ల గురించి బాగా తెలుసు. పదేళ్లకుపైగా వారితో యుద్ధాలు చేశాడు. చర్చలు జరిపాడు. వాగ్దానం చేశాడు. వాటిని ఉల్లంఘించాడు. స్నేహానికి ప్రాణమిచ్చే ఇండియన్లంటే అతడికి లోలోపల గౌరవంకూడా ఉంది. వాళ్ల పోరాట పటిమ, ధైర్య సాహసాలను కూడా చూశాడతడు. వీరోచితంగా యుద్ధం చేసే శత్రువు పట్ల అభిమానం పెరుగుతుంది. ఫోర్డ్ రాబిన్‌సన్ వద్ద సైనికులు, షెయెనీలను పశువుల్లాగా చూడడం అతనికి కోపం తెప్పించింది. అది 1877. "ఖననానికి పోతున్న కొద్దిమందిని (నిరాయుధులను) పట్టితేవడం అనాగరికం. మన సంస్కృతి విలువలకే అవమానం" అని పైఅధికారులకు రిపోర్టు పంపించాడు.

ఫోర్టు ఓమహా గాడ్ హౌస్‌లో పోంకాల దైన్యస్థితిని చూసి చలించిపోయాడు. కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారు అక్కడి అధికారులు. స్టాండింగ్ బేర్ ధీరోదాత్తత ముందు త్రీ స్టార్స్‌క్రూక్ తలవంచక తప్పలేదు. "అవును ఒకప్పుడు స్వేచ్ఛాజీవులం. ఈ నేలంతా సంచరించాం. ఇప్పుడు మన సంఖ్య తగ్గింది. శక్తి ఉడిగింది. పరిస్థితులు మా అదుపులో లేవు. మమ్మల్ని పుట్టించిన దేవుడే రక్షిస్తాడని నమ్మకం. కానీ దేవుడు ఈ నేలను తెల్లవాళ్లకు రాసిచ్చాడు కాబోలు. తథాస్తు" అంటూ సమాధానం చెప్పుకున్నారు పోంకాలు.

ఇంకా వుంది....

...ఫ్లేవర్ దెబ్బతింటుంది

పెండ్యాల మురళి

'డాక్టర్ కావాలనుకుని యాక్టరయ్యాను' అని చాలామంది అంటుంటారు. కానీ చక్రి మాత్రం సంగీతదర్శకుడు కావాలని అనుకోలేదు. ఉదరపోషణార్థం హైదరాబాద్ వస్తే ఫలితం లేకపోయింది. దాంతో తిరిగి వరంగల్‌జిల్లా మహబూబాబాద్‌కు వెళ్ళాలని డిసైడయ్యారు. కానీ సికింద్రాబాద్ దగ్గర ఇరానీ ఛాయ్ తాగుతుండగా...రాజధానిలోనే వుండి ఏదో చేయ్యాలని అనిపించింది. అంతే! పట్టుదలగా ప్రయత్నించి...ఓ స్నేహితుని ద్వారా సిక్‌బే ఆసుపత్రిలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగం సంపాదించారు. అంతటితో ఆగక తన తండ్రి వెంకటనారాయణ దగ్గర నేర్చుకున్న డోలక్‌కు కాస్త పదునుపెట్టి సంగీతంవైపు దృష్టి సారించారు. అదే ఆదిత్య ఆడియో కంపెనీకి చెందిన సత్యదేవ్‌ను ఆకట్టుకుంది. చక్రిని అతనే పూరీజగన్నాథ్‌కు పరిచయం చేశారు. ఆరోజు (జూన్ 15) సరిగ్గా తన పుట్టిన రోజు కావడం, పూరీ అంగీకరించడం ఇప్పటికీ మరువలేనంటారు జిల్లా చక్రధర్ (చక్రి). తనను ఇంతటివాణ్ణి చేసిన పూరీజగన్నాథ్‌ను జీవితంలో మర్చిపోలేనంటారు. పరభాషా గాయనీగాయకులు పాడితే జీవం వుండదనే చక్రి చెబుతున్న కబుర్లు ఈవారం మీకోసం.

మీ పుట్టినరోజు సందర్భంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేశారుకదా. అసలు ఇది ఎలా అలవడింది?

ప్రతి పుట్టినరోజు నాడూ అన్నదానం, రక్తదానం వంటి ఏవేవో కార్యక్రమాలు చేస్తూ వుండేవాడిని. మా ఊళ్లోనూ నిర్వహించాను. కానీ ఎప్పుడూ బహిరంగపర్చలేదు. ఇది మా నాన్న ద్వారా అబ్బింది. నా చిన్నప్పుడే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. దేశభక్తుల జీవితగాథలు చదివేవాణ్ణి. నన్ను బాగా ఇన్‌స్పైర్ చేసింది మాత్రం స్వామి వివేకానంద. 'మనకోసం మనం బ్రతకడం కన్నా నలుగురికోసం బ్రతకాలి' అనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను.

భవిష్యత్‌లో ఇంకా ఏమేం చేయాలనుకుంటు న్నారు?

త్వరలో 'చక్రి చారిటబుల్ ట్రస్ట్' స్థాపించబోతున్నాం. పర్యావరణ పరిరక్షణ, పైరసీ, ఎయిడ్స్, క్యాన్సర్ గురించి ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను కొనసాగిస్తాం.

వాటికి నిధులు ఎలా సేకరించనున్నారు?

మ్యూజిక్ షోలు ఏర్పాటుచేసి వాటిద్వారా నిధులు సేకరిస్తున్నాం.

పరభాషా గాయనీగాయకులు రావడంవల్లే లోకల్ టాలెంట్‌కు అవకాశాలు తగ్గుతున్నాయి. దీనికి మీరేమంటారు?

ఇది కొత్త కాదు. గతంనుంచీ వస్తూనే వున్నారు. జేసుదాసు, లతామంగేష్కర్, బప్పీలహరి తెలుగులో పాడారు. అయితే వారు పాడగలిగేవాటిని వారితోనే పాడించడంలో తప్పులేదు. అన్ని పాటలూ వారు పాడడం వల్ల ఫ్లేవర్ దెబ్బతింటుంది. ఇదేదో కొత్తగా వుందనిపించినా పాటలో జీవం వుండదు. నా వరకు మాత్రం ఇప్పటిదాకా 45 మంది గాయనీగాయకులను పరిచయం చేశాను. ఇంకా చేస్తూనే వుంటాను. ఒకప్పుడు కొత్తవాళ్ళు క్యాసెట్ పాడి వినిపించేవారు. ఇప్పుడు ఆ సమస్యలేదు. ఛానళ్లు పెరిగి టాలెంట్ హంట్‌తో ఎంతోమంది ప్రతిభావంతులు వెలుగులోకి వస్తున్నారు.

పాటల కంపోజింగ్‌లోనూ హీరోల ప్రమేయం ఉంటే మీకెలా అనిపిస్తుంది?

సంగీతంపై అవగాహన వుంటే తప్పులేదంటాను.

సినిమా సక్సెస్‌లో, సంగీతానికి ఎంత ప్రాధాన్యత వుంటుంది?

నా దృష్టిలో సగం, సగం. కథ, కథనాలతోపాటు మంచి సంగీతం కూడా వుంటేనే సినిమా సక్సెస్ అవుతుంది. అలా అని చాలా చిత్రాలు రుజువుచేశాయి.

సంగీత దర్శకుడు కాకపోతే ఉద్యోగిగానే మిగిలిపోయేవారా?

మ్యూజిక్ డైరెక్టర్ కావాలని ఎప్పుడూ అనుకోలేదు. డాక్టర్‌గానీ, బిజినెస్‌మేన్‌గానీ అవ్వాలనుకున్నా. ఇవేవీ కాకపోతే సోషల్ వర్కర్ మాత్రం అయ్యేవాణ్ణి.

ఈ సేవా కార్యక్రమాలు రాజకీయాల్లో బెర్త్ కోసమేనా?

అలాంటిదేమీలేదు. అసలు రాజకీయాలు నాకు తెలీవు. అందులో నేను ఇంకా చిన్న పిల్లవాణ్ణే. పదిపన్నెండేళ్ల తర్వాత వాటి గురించి ఆలోచిస్తా.

ప్రస్తుతం మీరు చేస్తున్న చిత్రాలు?

నితిన్‌తో 'విక్టరీ' విడుదలకు సిద్ధంగా వుంది. తేజ 'కేక', ఎం.ఎస్.రాజు చిత్రం, వంశీ దర్శకత్వంలో 'గోపి గోపిక గోదావరి తీరం' చిత్రం చేస్తున్నాను.

పొలం అమ్మాలంటే...

మా మామయ్య గార్కి వారి నాన్నగారి నుండి వచ్చిన ఎకరం పొలం, తాను కొన్న మరో రెండు ఎకరాలు కలిపి మొత్తం మూడు ఎకరాలు ఉంది. ఈ పొలం సాదువెల్లి గ్రామంలో ఉంది. ప్రస్తుతం తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఎకరం పొలం మార్పిడి చేసుకున్నారు. దానికి సంబంధించిన పట్టా వుంది. కాని ఇప్పుడు వీరి పొలాలకు రేటు పెరిగింది. ఆ పొలం అమ్మబోతే 'మార్పిడి చేసిన పొలం తిరిగి ఇవ్వాలి. లేదా అమ్మిన రేటుకి దబ్బులివ్వాలి' అని గ్రామ పెద్దల ద్వారా ఒత్తిడి తెచ్చారు. అయితే మూడు ఎకరాలు కలిపి అమ్మలేమా? వీటికి ఎలాంటి పత్రాలుండాలి? ఈ సమస్యకి పరిష్కార మార్గం తెల్పగలరు.

ఇంజా మల్లేష్, యాదగిరి గుట్ట.

మీ ప్రశ్న స్పష్టంగా లేదు. ఎవరికి ఎవరు మార్పిడి చేసుకున్నారనేది తెలియట్లేదు. దీనికి సంబంధించి పట్టా ఉందంటున్నారు. వుంటే పట్టా రెండెకరాలకు సంబంధించినదా! మార్పిడికి సంబంధించిన ఎకరం భూమిదా!! అన్నది తెలుపగలరు. మార్పిడి రాతపూర్వకంగా ఉంటే రెవెన్యూ ప్రకారం కబ్జాలో ఆ ఎకరంలో మీరే ఉంటే దాన్ని పరిగణనలోకి తీసుకొని అమ్మవచ్చు. ఆ పత్రాన్ని ముందుగా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో 'వాలిడేషన్' మార్క్ చూపించి మూడెకరాలు అమ్ముకోవచ్చు. ఎటువంటి పత్రాలు రాత పూర్వకంగా లేనట్లయితే అమ్మజాలరు.



తండ్రి ఉద్యోగం కొడుక్కి వస్తుందా!

మా మామయ్యకు ఇద్దరు భార్యలు. పెద్దావిడకు అంటే... మా అత్తగారికి ఒక అబ్బాయి. అలాగే చిన్నావిడకు ఇద్దరు కూతుళ్ళు. మా మామయ్య గారు పాడేరు డి.ఎల్.టి.ఓ ఆఫీసు అటెండర్‌గా పని చేసేవారు. ఆయన "మే 10, 2006"న మరణించారు. మామయ్యగారి ఉద్యోగం కావాలని మా ఆయన అడగ్గా, మామయ్య గారి రెండవ భార్యకు పుట్టిన ఇద్దరు కూతుళ్ళు కూడా ఆ ఉద్యోగం తమకు కావాలని గొడవ పెడ్తున్నారు. మా మామయ్య గారి ఉద్యోగం మా వారికి రావాలంటే ఏం చేయాలో ... ఎవరిని సంప్రదించాలో అర్థం కావడం లేదు. కావున లాయర్ గారూ! ఈ విషయానికి సంబంధించిన మీ విలువైన సలహా ఇవ్వగలరు.

ఒక సోదరి, పాడేరు.

మీ మామయ్య గారి ఉద్యోగం కుటుంబ సభ్యుల్లో ఎవరికో ఒకరికే వస్తుంది. మిగతా సభ్యులు అభ్యంతరం పెట్టకపోతే తప్పనిసరిగా ఇవ్వాలి. మీ ఆడపడుచులకు పెండ్లి అయితే వారికి ఉద్యోగం ఇవ్వరు. వివాహం కాని ఆడపిల్లలే అర్హులు. ఆడపిల్లలకు వివాహం అయితే వారు ఉద్యోగం పొందలేరు. వివాహం కానట్లయితే పెద్దల సమక్షంలో పరిష్కరించుకొని 'నో అబ్జెక్షన్' తీసుకోవడం తప్పనిసరి.



జి. ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది, 9848994240

ముదురు

ఇలాగైతే... టింకూ గాడి పుట్టినరోజుకి కాదుగాని వాడి కొడుకు బారసాలకు చేరుకుంటామేమో!



అప్పట్లో కుటుంబ నియంత్రణ సౌకర్యం లేదుగా...





సీసాలోకి గుడ్డు పంపగలరా!

చిన్నారులూ... ఒక సన్నటి సీసాలోకి కోడిగుడ్డు పంపించగలరా! ఏంటలా విచిత్రంగా చూస్తున్నారు? అదెలా! అనా. దానికి ఒక సీక్రెట్ వుంది. కావాలంటే చెప్తాం. లేదంటే ఒద్దులే...ఓకే. మీరంతా చాలా చాలా ఆత్రుత పడుతున్నారు కాబట్టి చెప్పేసుకుందాం.

ఏమేం కావాలంటే... వుడికించిన గుడ్డు, అగ్గిపెట్టె, మూతి (కోడిగుడ్డు కంటే) చిన్నగా వున్న సీసా, కాగితం.

ఎలా చేయాలంటే... ముందుగా గుడ్డు వుడికించి పైన పెంకు తీసేయండి. ఇప్పుడు ఒక సీసా తీసుకోండి. ఇదెలా వుండాలంటే... దాని మూతి మీద కోడిగుడ్డు పెడితే లోపలికి పడిపోకూడదు. అంటే మూతి సన్నగా వుండాలి. సన్నగా అంటే మరీ సన్నగా కాదు. కోడిగుడ్డు పడిపోని విధంగా వుండాలి. ఓకేకదా. ఇప్పుడు సీసా తీసుకోండి. కాగితం ముక్కను అగ్గిపుల్లతో వెలిగించి సీసాలోపల వెయ్యండి. వెంటనే కోడిగుడ్డును సీసా మూతి మీద పెట్టండి. గుడ్డు సన్నగా వుండేవైపు సీసా పైన వుండాలి. మీరు అలాగే చూస్తూ వుండండి. కోడిగ్డు మెల్లగా సీసాలోపలికి జారిపోతుంది.

మొదట కోడిగుడ్డు సీసాలోపలికి పడలేదు. ఇప్పుడెలా సాధ్యమైంది! అన్న అనుమానం మీకు వచ్చేసిందికదూ. మొదట్లో సీసా లోపల బయట ఒకే విధమైన గాలి ఒత్తిడి వుంది. కానీ సీసా లోపల కాగితాన్ని మండించడం వల్ల ...అక్కడి ఆక్సిజన్ తగ్గిపోయింది. అంతేకాకుండా సీసా మూతిమీద గుడ్డు పెట్టడం వల్ల కొత్తగా ఆక్సిజన్ లోపలికి రావడానికి లేదు. దాంతో సీసా లోపల గాలి ఒత్తిడి తగ్గిపోతుంది. కోడిగుడ్డు లోపలికి పడిపోతుంది.



ఏం నేస్తాలూ...! మీఫ్రెండ్స్‌కి చేసి చూపిస్తారుగా. అయితే ఒక్కటి మరువకండి. కాగితాన్ని లోపల మండించేటప్పుడు సీసా చుట్టూ చేతులు తిప్పుతూ అబ్రకదబ్ర...అబ్రకదబ్ర... అనండే.

-సాహిల్.కె

రంగులు అద్దుదాం





గీసేద్దాం

హాయ్ చిన్నారులూ... మీకు దుప్పి బొమ్మ వేయడం వచ్చా! రాకపోతే ఇవాళ మేం చెప్పిన పద్ధతిలో నేర్చేసుకోండి మరి.

చుక్కలు కలిపేస్తే పోలా!



చేయగలరా

పిడుగూలూ! ఇదిగో మీ ముందుకు అగ్గిపుల్లల పజిల్ తీసుకొచ్చాం. చూశారుగా. తొమ్మిది అగ్గిపుల్లలతో తూకం చేశాం. మీరు ఏం చేయాలంటే కేవలం రెండంటే రెండు అగ్గిపుల్లల స్థానం మార్చి ... మరో తూకం తయారుచేయాలి. మరి ఎలా చేస్తారో ఏంటో! మాకు మాత్రం తూకం కావాలి. ప్రయత్నించండి. ఎంతకీ తెలీకపోతే పుస్తకం తిరగేసి మా జవాబు చూడండే.



పేరు చెప్పే ఆట

హలో...హాయ్ నేస్తాలూ... ఇవాళ మీకోసం ఒక మంచి ఆట తీసుకొచ్చాం. అది ఎంత బావుంటుందంటే...మాటల్లో చెప్పలేం. ఆడుతుంటే మాత్రం మీరంతా భలే ఎంజాయ్ చేస్తారు. అన్నట్టు ఈ ఆటను వానాకాలంలో కూడా ఎంచక్కా ఆడుకోవచ్చు. అందుకని ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా ఆట గురించి చెప్పేసుకుందామే.

పిల్లల వయస్సు: 6 సంవత్సరాలు ఆపైన

కావలసిన వస్తువులు: ఏదైనా మ్యాగజైన్, లేదా బొమ్మల పుస్తకం, పెద్దవారొకరు.

ఎలా ఆడాలంటే... ముందుగా పిల్లలంతా పంటలు వేయాలి. చివరికి ఒకరు మిగులుతారు కదా. ఆ పాపో/బాబో దొంగన్నమాట. మిగతావారంతా చక్కగా ఒక గదిలో గుండ్రంగా కూర్చోవాలి. ఇప్పుడు దొంగను గది బయటకు పంపించాలి. అప్పుడు పెద్దవాళ్లు వచ్చి ఏదైనా మ్యాగజైన్‌లోని ఒక బొమ్మ చూపించాలి. అంటే గుర్రం మీద సవారీ చేస్తున్న పిల్లవాడో... బొమ్మలు వేస్తున్న పాపో, తింటున్న అమ్మాయో..ఇలా అన్నమాట. తర్వాత ఆ పుస్తకాన్ని మూసి.వేసి దాచిపెట్టాలి. తర్వాత గది బయట వున్న దొంగను లోపలికి పిలవాలి. ఇప్పుడు గదిలోపల గుండ్రంగా కూర్చున్న పిల్లలంతా తాము చూచిన బొమ్మలోలాగా యాక్షన్ చేయాలి. అది చూచి దొంగ చెప్పగలగాలి. ఇలా మూడు చాన్సులు వుంటాయి. అప్పటికీ చెప్పలేకపోతే ఔటయిపోయినట్టు. చెప్తే... కనుక ఆటలో కూర్చోవచ్చు. తర్వాత ఇందాక దొంగ పెట్టిన పాప/బాబును మినహాయించి మిగతా వారంతా పంటలు వేయాలి. చివరికి మిగిలిన వారు దొంగపెడతారు. మళ్లీ ఇందాకటిలానే ఆట మొదలువుతంది. చెప్పకుంటుంటేనే ఆట ఎంతో బావుందికదూ. మరి ఆడుతుంటే ఇంకెంత బావుంటుందో! మరి వీలైనప్పుడు ఆడుకుంటారుగా.

-చూటీ

అట్టమీది కథ

వి. నవీన్ కుమార్



వానాకాలం వచ్చేసింది. వానల వెంటే వాటి నేస్తాలూ వచ్చేస్తాయి. అవేనండీ... తుమ్ములూ, దగ్గులూ, జ్వరాలూ, విరేచనాలూ...వంటి అనారోగ్యాలు. మనం ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా.. అవి మనమీద వీర విహారం చేసేస్తాయి. అందుకే పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని... వ్యక్తిగత శుభ్రత పాటించాలని.. సురక్షిత నీటిని తాగాలని చెప్తుంటారు వైద్యులు. అసలు వానాకాలంలో ఎలాంటి వ్యాధులొస్తాయి? వేటివల్ల వస్తాయి? నివారణా చర్యలేంటి? వంటి విషయాలు ఈ వారం తెలుసుకుందాం!

వానా కాలం వ్యాధుల కాలం

వానాకాలంలో నీరు కలుషితమయ్యే అవకాశాలు బాగా ఎక్కువగా వుంటాయి. అటువంటి నీరు తాగడం వల్ల... ముఖ్యంగా ప్రయాణాలు చేసేటప్పుడు ఏ నీరు పడితే ఆ నీరు తాగడం వల్ల నీళ్ళ విరేచనాలు కలగవచ్చు. పల్చగా రెండు లేదా అంతకన్నా ఎక్కువసార్లు విరేచనాలు అయి, నీరసంగా ఉంటుంది. దానితోపాటు కండరాల నొప్పి, జ్వరంలాంటివి వస్తే అతిసారవ్యాధిగా గుర్తించాలి. పిల్లల వంటిమీద చర్మాన్ని రెండు వేళ్లతో పట్టి లాగినప్పుడు అలాగే ఉండిపోతుంది. మరీ చిన్న పిల్లలైతే మాడు, కళ్ళు లోపలికి పోతాయి. ఇవి అతిసారవ్యాధి లక్షణాలు. శరీరంలో నీరు తగ్గిపోతుందన్న మాట! తల్లిపాలు తాగని పిల్లలకు ఈ అతిసార వ్యాధి త్వరగా వచ్చే అవకాశముంది.



అలాగే ఆహారలోపం ఉన్నవాళ్లకి రావచ్చు. జలద్రవణ చికిత్స- అతిసారని అరికట్టడానికి సరైన చికిత్స. దీనిని ఓరల్ డిహైడ్రేషన్ థెరపీ అంటారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో, మందులషాపులలో ఈ పాకెట్లు దొరుకుతాయి. ఇంటి దగ్గర కూడా సులభంగానే చేసుకోవచ్చు. కాచి చల్లార్చిన లీటర్ నీటిలో మూడు చెంచాల పంచదార, ఒక చెంచా ఉప్పు వేసి తాగిస్తుండాలి. ఇలా అతిసార కట్టుకునేంత వరకూ తాగించాలి. విరేచనాల ద్వారా కోల్పోయిన ఖనిజలవణాలు, నీరు ఈ ద్రావణంవల్ల శరీరానికి అందుతాయి. వాంతులవుతున్నా, ఈ ద్రావకాన్ని కొంచెం కొంచెం తీసుకోవాలి. కొంత వాంతైనా కొంతైనా లోపలికి పోతుందిగా! ఈ ద్రావకం వల్ల వాంతులూ తగ్గుతాయి. అతిసార ప్రారంభంకాగానే ఈ ద్రావణమివ్వడం వల్ల మరణాల్ని అరికట్టవచ్చు.

జ్వరాలతో జాగ్రత్త

చలిజ్వరం, వణుకు వస్తే మలేరియా అనే అనుమానం రావాలి. జ్వరం తగ్గి చెమటలు పట్టి మళ్ళీ జ్వరం వస్తుంటుంది. రక్తపరీక్షల ద్వారా మలేరియా వుందో లేదో నిర్ధారించుకోవచ్చు. వుంటే, సకాలంలో సరైన వైద్యం చేయించాలి. వైరల్ ఫీవర్ వచ్చినప్పుడు కనిపించే లక్షణాలన్నీ డెంగ్యూ వచ్చినప్పుడూ కనిపిస్తాయి. జ్వరం, చలి, వళ్ళు నొప్పులు, కీళ్ళనొప్పులు, వాంతులు, విరేచనాలు, దద్దుర్లు రావచ్చు. వైరల్ ఫీవర్స్ మనలోని రోగ నిరోధక శక్తితో అదుపులోకి వస్తాయి. కాబట్టి ఎక్కడబడితే అక్కడ నీళ్ళు నిల్వ వుండకుండా చూడాలి. అలా చేస్తే దోమలు పెరిగే అవకాశాల్ని చాలా వరకు తగ్గించినట్లవుతుంది. అలాగే ఇంటికి మెష్‌లు, మంచాలకు దోమతెరలు మస్కిటో రిపెలెంట్లు వాడి దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలి.

కలవరపెట్టే కలరా

'విబ్రియో కలరా' అనే సూక్ష్మ క్రిమివల్ల కలరా వస్తుంది. కలరా క్రిములున్న ఆహార పానీయాలు తీసుకున్నప్పుడు ఈ వ్యాధి వస్తుంది. క్రిములు శరీరంలోకి ప్రవేశించిన మొదటి రోజు నుంచి ఐదు రోజుల్లో కలరా లక్షణాలు ప్రారంభమవుతాయి. రోగికి తరచూ విరేచనాలు అవుతుంటాయి. వీటి వల్ల కడుపులో ఎటువంటి నొప్పి కలగదు. వీటిని అరికట్టకపోతే డీహైడ్రేషన్ కలగొచ్చు. మూత్రం ఆగిపోవడం, కాళ్ళు పీకడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. చివరికి ఒళ్ళు చల్లబడి, నాడి క్షీణించి ప్రాణాపాయం సంభవించొచ్చు. మలాన్ని, వాంతి పదార్థాన్ని మైక్రోస్కోప్‌తో పరీక్షిస్తే కామా ఆకారంలో ఉండే విబ్రియో జాతి క్రిములు కనిపిస్తాయి. వెంటనే చికిత్స ప్రారంభించకపోతే ప్రాణాపాయం సంభవిస్తుంది. కాబట్టి వ్యాధి వచ్చాక చికిత్స చేయించుకునేకన్నా ముందుగా జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ఈ వ్యాధి ఉన్న ప్రదేశాలకు, వ్యక్తుల దగ్గరికి వెళ్ళకూడదు. కలరా రాకుండా టీకాలు వేయించుకోవాలి. నీటిని క్రిమిరహితం చేయాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఆహారం తీసుకునేముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఆహార పదార్థాల మీద ఈగలు, దోమలు వాలకుండా మూసివుంచాలి. వ్యాధి వచ్చిన వాళ్లు ఎక్కువ ప్రదేశాలు తిరగకూడదు. నీటిని బాగా మరగకాచి చల్లార్చి తీసుకోవాలి.

తిరగబెట్టే టైఫాయిడ్

ఈ వ్యాధి 'శాల్మొనెల్లా టైఫి' అనే క్రిమి వల్ల కలుగుతుంది. 'ప్యారా టైఫాయిడ్' అనే

ENTERED



వ్యాధుల నిర్మూలన మన చేతుల్లోనే...

డాక్టర్ ఎన్. పాపారావు,
జనరల్ ఫిజీషియన్,
యశోదహాస్పిటల్, హైదరాబాద్.

మనిషి నుంచి మనిషికిగాని, జంతువులనుంచి జనులకుగాని సంక్రమించే వ్యాధుల్ని 'సాంక్రమిత వ్యాధు'లంటారు. అనేకమంది క్రిమిధాటికి గురైనా వ్యాధులు కొందరికే వస్తున్నాయి. తక్కిన వాళ్ళకు రాకపోవడం, అనారోగ్యం కలిగిన వాళ్ళలోకూడా కొందరు తేరుకోవడం, కొందరు మరణించడం చూస్తుంటాం. వ్యక్తికి అనారోగ్యం కలగకపోవడం- మూలశరీరంలోకి ప్రవేశించిన క్రిమిసంఖ్య మీదా, వ్యక్తుల్లో ఆ వ్యాధిని అరికట్టే రోగనిరోధకశక్తిమీద ఆధారపడి ఉంటుంది. శరీరంలో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటేనే క్రిములు విజృంభిస్తాయి. క్రిమి శరీరంలోకి ప్రవేశించినప్పటి నుంచి రోగలక్షణాలు ఆరంభమయ్యేదాకా ఉండే కాలాన్ని 'అంకురావస్థ' అంటారు. ఈ సమయంలో మన శరీరంలో ఉన్న రోగనిరోధకశక్తి విజృంభిస్తుంది. రక్తంలోని తెల్లకణాలు, ప్లాస్మాలో ఉండే విషనిరోధకాలు, శరీరంలోకి ప్రవేశించిన క్రిములమీద యుద్ధం ప్రకటిస్తాయి. యాంటీబాడీలు, యాంటీ టాక్సిన్లు క్రిమివిషాల్ని శక్తిహీనం చేసి, క్రిమిసంఖ్య పెరుగుదలను అరికడతాయి. ఈ యుద్ధంలో చనిపోయిన తెల్లకణాలు చీము (పస్)గా తయారవుతాయి. ఇన్‌ఫెక్షన్‌తో చీము చేరడమంటే ఇదే. సూక్ష్మక్రిములు వ్యాధులు కలిగిస్తున్నా వాటిని వ్యాపింపచేసేవి క్రిమికీటకాదులు. కాబట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం, సురక్షిత నీరు తీసుకోవడంతోపాటు క్రిమికీటకాలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నిల్వవున్న ఆహారపదార్థాలు నీరు, వాటివల్ల క్రిమికీటకాలు వ్యాపిస్తుంటాయి. ఇంటిచుట్టూ ఎక్కడా నీరు నిల్వవుండకుండా చేసుకోవాలి. ఆ ప్రాంతాలలో డిడిటి లాంటివి చల్లాలి. ఇంట్లో తాగే నీటిని కూడా ఎక్కువ రోజులు నిలువ ఉంచరాదు. 2,3 రోజులకొసారి ఇంట్లో వున్న నీటిని పారబోసి కొత్తనీరు తీసుకుంటూ ఉండాలి. దోమలు, ఈగలు లాంటివి వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తాగే నీటిమీద ఆహార పదార్థాల మీద మూతల్ని పెట్టాలి. దోమలు కుట్టకుండా మస్కిటో కాయిల్స్, దోమతెర లాంటివి వాడాలి. మనసంపూర్ణ ప్రయత్నంతో క్రిమికీటకాల్ని దూరంగా తరిమికొట్టాలి.

మరోరకం జ్వరం కూడా వస్తుంటుంది. కేవలం పరీక్షలతో టైఫాయిడ్, ప్యారా టైఫాయిడ్ మధ్య బేధాన్ని పసిగట్టలేం. ఈ రోగ కారక క్రిములు విరేచనాల్లో ఉంటాయి. మూత్రంలో కూడా ఉండొచ్చు. ఈ జ్వరం రెండు నుంచి నాలుగు వారాలుండొచ్చు. మొదటి వారంలో జ్వరం క్రమేణా పెరుగుతూ చివరి వారంలో క్రమేణా జారిపోతుంది. ఇది మళ్లీ మళ్లీ తిరగబెట్టే స్వభావం గల జబ్బు. ఈ జ్వరం నయమైన తరువాత కూడా ఈ రోగులు టైఫాయిడ్ క్రిమి వాహకులుగా వుంటారు. క్రిమివాహకులు అంటే వీరి శరీరంలో క్రిములుంటాయి. కాని వాటి వల్ల వారు బాధపడరు. ఎందుకంటే క్రిమి వాహకులకు, ఆ క్రిమి సంబంధమైన రోగ నిరోధకశక్తి ఉంటుంది. టైఫాయిడ్ రోగిని హాస్పిటల్ నుంచి డిశ్చార్జి చేసే ముందు అతని మూత్రంలోనూ, విరేచనాల్లోనూ టైఫాయిడ్ క్రిములు లేవని నిర్ధారించుకోవాలి. క్లోరొమైసిన్ లాంటి మందుల వల్ల జ్వరం తగ్గినా విశ్రాంతి అవసరం. టైఫాయిడ్‌ను నిరోధించడానికి టీకాలు ఉన్నాయి. ఇలాంటి ప్రదేశాల్లో ఉన్నవాళ్ళు వర్షాలు వచ్చినప్పుడు టైఫాయిడ్ నిరోధక టీకాలు తీసుకోవడం మంచిది.

బంక విరేచనాలయితే...

దీన్ని రోగం అనడం కన్నా లక్షణం అనడం సమంజసం. జిగురు, నెత్తురు ఉన్న విరేచనాలతోపాటు జ్వరం, ఉదరంలో బాధ, విరేచనం వస్తున్నట్లు ఉండటం దీని లక్షణం. ఈ ఇది రెండు రకాలుగా వస్తుంది. బ్యాక్టీరియా వల్ల, అమీబా అనే ఏకకణ ప్యారాసైట్స్ వల్ల కలగొచ్చు. ఇది ఏ రకమైందనేది మల పరీక్షతో తెలుసుకోవచ్చు. బ్యాసిల్లస్ రకం బ్యాక్టీరియాతో కలిగే డిసెంట్రీ కారక క్రిమిని బట్టి మూడు రకాలుగా వుంటుంది. అవి... శిగా బ్యాసిల్లస్, ఫ్లక్సనాట్ బ్యాసిల్లస్, సొనెబ్యాసిల్లస్, ఎంటెమిబా హిస్టోలైటికా అనే సూక్ష్మక్రిమివల్ల ఎమీబియాసిస్ ఏర్పడుతుంది. పరిస్థితులు బాగున్నపుడు అమీబా తన చుట్టూ కవచంలా ఏర్పరచుకుని స్థావర స్థితిని పొందుతుంది. దీన్నే సిస్ట్ అంటారు. ఈగల వల్ల ఈ సిస్టులు ఇతరులకు వ్యాపిస్తాయి. కాబట్టి విరేచనాలను అరికట్టాలంటే ఈగలు వృద్ధి చెందకుండా చూసుకోవడం చాలా అవసరం. ఫిల్టర్ చేసిన నీళ్ళు దొరక్కపోతే మరగబెట్టిన నీళ్ళు తాగడం అవసరం.

కీటకాల వల్ల మలేరియా, ఫైలేరియా, నారికురుపు, ఎల్లోఫివర్ లాంటి వ్యాధులు కలుగుతాయి. ఆడ ఎనాఫిలస్ దోమ మలేరియా విస్తరించడానికి కారణమవుతుంది. పరిసరాల్లో ముఖ్యంగా నీరు నిల్వవుండే ప్రాంతాల్లో డిడిటి చల్లి మలేరియాను అరికట్టవచ్చు. దోమ తెరలు వాడటం మంచిది. రక్తంలో మలేరియా క్రిములుంటే ప్రైమాక్విన్ అనే మందు రోజుకు 15 మిల్లీ గ్రాముల చొప్పున ఐదు రోజులు తీసుకోవాలి.

ఫైలేరియాసిస్‌తో ప్రమాదం మరి

కాళ్ళు, వృషణాలు, మరికొన్ని





శరీరభాగాలు వాయడం ఫైలేరియాసిస్ ముఖ్య లక్షణం. కాళ్ళు వాయడం వల్లే దీనిని బోదకాలు, ఏనుగుకాలు అనే పేర్లు వచ్చాయి. ప్యారాసైట్లు క్యూలెక్స్ అనే దోమకాటు వల్ల ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. ఈ రోగ ప్రారంభంలో పదేపదే చలిజ్వరం వస్తుంటుంది. అపరిశుభ్ర పరిసరాల్లో, నీళ్ళు నిల్వవున్నచోట్ల ఈగలు, దోమలు ఎక్కువగా విస్తరిస్తాయి. క్రిమికీటకాలు వృద్ధిచెందకుండా వుండాలంటే నీళ్లు నిల్వ వుండకుండా చూడటం చాలా అవసరం.

నారికురుపు

జ్వరం, వికారం, వాంతి, కాలిమీద దురద, మంట, బొబ్బలు లాంటివి ఈ వ్యాధి లక్షణాలు. సాధారణంగా ఈ బొబ్బ మడమ వద్ద వస్తుంది. నారి కురుపుకు కారణమైన క్రిమి సైక్లాస్ అనే పీత వంటి జంతువు నుంచి మనిషి కాలులోకి ప్రవేశిస్తుంది. బొబ్బ చితికినపుడు లార్వాలు నీటిలో వదలబడతాయి. అంటే నిల్వ నీరులోనే ఇవి వ్యాపిస్తాయన్నమాట. ఇదే నీటిని మనుషులు తాగినపుడు లార్వాలు కడుపులోకి ప్రవేశిస్తాయి. పాములు పెరుగుతాయి. మగపాములు చచ్చిపోతే, ఆడపాములు చర్మంలోకి ప్రవేశించి కాలును తొలుస్తాయి. సాధారణంగా దిగుడు బావులుండేచోట ఈ వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తుంది. నారికురుపులు వున్నవాళ్ళు నీళ్లల్లోకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

బాబోయ్ డెంగ్యూ!

డెంగ్యూ జ్వరం గురించి ఈ మధ్య బాగా వింటున్నాం. దోమ ద్వారా వ్యాపించే వైరల్ వ్యాధి. ఇది వస్తే జ్వరం, తలనొప్పి, కండరాలు, కీళ్ళనొప్పి, వంటి మీద దద్దుర్లు, వాంతులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని ఇన్‌ఫెక్షన్ల వల్ల డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్ వస్తుంది. దీంతో జ్వరంతో పాటు చిగుళ్ళ నుంచి రక్తస్రావం, ఆహార నాళంలో రక్తస్రావం, రెటీనల్ హేమరేజెస్, హెపటోమెగలి, థ్రాంబో సైటోపెనియా కలుగవచ్చు. కొంతమందికి డెంగ్యూ షాక్ సిండ్రోమ్ వచ్చి, మరణమూ సంభవించొచ్చు. ఈడిస్ ఈజిప్టై అనే దోమ ద్వారా సీరోటైప్ వైరస్ శరీరంలోకి ప్రవేశించడం వల్ల డెంగ్యూ ఫీవర్ వస్తుంది. వైరస్ శరీరంలోకి ప్రవేశించిన 5 నుంచి 10 రోజుల్లో డెంగ్యూ ఫీవర్ లక్షణాలు కనిపిస్తాయి. ఈ దశలో డెంగ్యూ యాంటిజన్ యాంటీ బాడీ మందులతో జ్వరాన్ని అదుపులోకి తేవొచ్చు. రెండోరకం సీరోటైప్ వైరస్‌కూడా ప్రవేశించడంతో డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్‌తో రక్తస్రావం, రక్తంగడ్డలు కట్టడం జరుగుతుంది. కొంతమందిలో క్రమంగా 'డెంగ్యూ షాక్ సిండ్రోమ్' లోకి వెళ్తారు. ఈ దశలో మరణమూ సంభవించవచ్చు. ఈ వైరస్‌ని రక్తంలోంచి వేరు చేసి ఎలిసా పరీక్ష చేస్తారు. దీనికి యాంటీవైరల్ థెరపీలేదు. రోగనిరోధకశక్తితో జ్వరం దానంతటదే తగ్గాలి. రక్తపోటు 90కి తగ్గకుండా ఇంట్రావీనస్‌గా ఏమైనా ఇస్తూ చూడాలి. నోటిద్వారా కూడా ద్రావకాల్నివ్వాలి. ఈదశలో రక్తంలోని ప్లేట్‌లెట్స్ కౌంట్‌తగ్గిపోతుంటే ఆ జ్వరం డెంగ్యూ అని అనుమానం రావాలి. వెంటనే ప్లేట్‌లెట్స్ ఎక్కించాలి. లేకపోతే డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్ రావచ్చు. ఇప్పుడు బ్లడ్ బ్యాంక్‌లలో సెల్ సెపరేటర్స్ ఉన్నాయి. గతంలోలా రక్తంతో ఇప్పుడు ఎక్కించడంలేదు. అవసరమైన భాగాన్ని అవసరమైనంత ఎక్కిస్తారు. అలా రోగికి అవసరమైనన్ని ప్లేట్‌లెట్స్‌ని ఎక్కించి ప్లేట్‌లెట్స్ కౌంట్‌ని కాపాడటం చాలా అవసరం.

ఇలా చేయండి...!

పనికిరాని వస్తువుల్ని అలా పడేయడం వల్ల కూడా ఈజిప్టై దోమలు ఇళ్లలో ఎక్కువవుతాయి. కూలర్లు, నీటిని నిల్వ ఉంచే డ్రమ్ములు, ట్యాంక్‌లు పారేసిన వాడకంలేని వస్తువులు, పాతటైర్లు, వాడకుండా పడేసిన బక్కెట్లు, డస్ట్‌బిన్లు, ఖాళీ కొబ్బరిచిప్పలు, పునాదులు తవ్వి నిర్మిస్తున్న ప్రాంతాలు, పూలతొట్టెలు ద్వారా ఈ దోమలు ఎక్కువ కావచ్చు. అందుకని ఇంట్లో పరిశుభ్రతను పాటించండి. పాత్రలు, డ్రమ్ములకు మూతలు గట్టిగా బిగించండి. వారం వారం నీటిట్యాంక్‌లను శుభ్రం చేయించండి. పాతటైర్లు, కొబ్బరిచిప్పలు లాంటివి తగలబెట్టించండి. నిద్రపోయేటప్పుడు శుభ్రమైన దుప్పటిని నిండా కప్పకోండి. దోమకాటునుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోండి.

రోగనిరోధక శక్తి లేకపోతే ఇంతేసంగతులు

రోగనిరోధక శక్తి విజయాన్ని సాధిస్తే క్రిములు అంతరించి వాటి విషాలు సంహరించబడతాయి. దాంతో ఆ వ్యక్తి రోగం నుంచి బయట పడతాడు. అలా కాకుండా క్రిములదే పైచేయి అయితే వ్యక్తి రోగగ్రస్తుడవుతాడు. అప్పుడప్పుడు మనిషి రోగానికి గురైనా, దాని నుంచి కోలుకుంటుంటాడు. అదెట్లా అంటే..? రోగనిరోధక శక్తులు మళ్ళీ ఆ వ్యాధి వచ్చినప్పుడు దాన్ని అరికట్టే శక్తిని అలవరచుకుంటాయి. అటువంటి శక్తిని ఆర్జిత రోగనిరోధక శక్తి అంటారు. ఈ రోగనిరోధక శక్తిని ప్రసాదించే వస్తువునో, క్రిమినో శరీరంలోకి ప్రవేశపెట్టి కృత్రిమంగా రోగనిరోధకశక్తిని కలిగించొచ్చు. ఇటువంటి ఇంజెక్షన్లను ప్లేగు, కలరా, టైఫాయిడ్, డిఫ్తీరియాలాంటి వ్యాధులు రాకుండా ఇస్తున్నారు. అలాగే పిల్లలకు వాక్సినేషన్ సకాలంలో బూస్టర్ డోస్‌తో ఇచ్చి వ్యాధి నిరోధకశక్తిని పెంచి, పెద్దవుతున్న కొద్దీ చాలా వ్యాధులు రాకుండా ఎదుర్కొనే శక్తిని కలిగిస్తున్నారు.



కథా నిలయం శ్రీకాకుళం

చూద్దాము...

రాజీవ్

అందాలను బందించిన బందీపూర్

అడవులు, వన్యప్రాణులు, సాహసం, ప్రకృతి, ప్రశాంతత... ఇవన్నీ ఇష్టపడే వాళ్లకి హిల్‌స్టేషన్లూ, మామూలుగా అందరూ వెళ్లే టూరిస్టు ప్రదేశాలూ లాభంలేదు. నిజానికి ఇటువంటివి ఇష్టంలేదనుకుని, అటువైపు వెళ్లే ప్రయత్నం కూడా చేయనివాళ్లుంటారు. అయితే ఓసారి అటువైపు వెళ్తే తెలుస్తుంది- అందులోని విషయం. ఒకసారి దర్శించిన టూరిస్టు ప్రదేశాన్ని మళ్లీ మళ్లీ దర్శించడం చాలామందికి రుచించకపోవచ్చు. కానీ ప్రకృతిలో మమేకమైన వన్యసంపద అలరారే ప్రదేశాలు అలా కాదు... పదేపదే ఆహ్వానిస్తుంటాయి. మనకీ తరచూ వెళ్లాలనిపిస్తుంది.

అటువంటి సుందర ప్రకృతి దృశ్యాలు, వన్యప్రాణుల నిలయాలు మన దేశంలో అనేకం వున్నాయి. వాటిలో ఒకటి బందీపూర్ జాతీయవనం. పశ్చిమ కనుమలలో, మైసూర్-ఊటీ మార్గంలో వున్న ఈ జాతీయవనం మన దేశంలోని మొదటి టైగర్ రిజర్వ్‌లలో ఒకటి.

బెంగుళూరు నుంచి సుమారు 250 కిమీ, మైసూరు నుంచి 100 కిమీ దూరాన వుంది బందీపూర్. దాదాపు 870 చదరపు కిమీ విస్తీర్ణంలో విస్తరించిన ఈ జాతీయవనం 1931లో 90 చదరపు కిమీ వైశాల్యం గల ఒక అభయారణ్యంలా ఆరంభమైంది. ఇంత తక్కువ స్థలంలో వన్యప్రాణులకు న్యాయం జరగదని 800 చకిమీ వేణుగోపాల వన్యప్రాణి వనంగా విస్తరించబడింది. 1973లో ప్రాజెక్ట్ టైగర్‌లో భాగంగా దీనిని టైగర్ రిజర్వ్ చేశారు. ఇప్పటికీ దాదాపు 70 పులులతో వేలాది ఏనుగులతో అసంఖ్యాకమైన అరుదైన విశేషమైన జంతు, వృక్ష, పక్షి జాతులతో ఈ జాతీయవనం అలరారుతోంది.



ఈ వనంలోనుంచి కబిని, మోయర్, నాగూర్ నదులు ప్రవహిస్తుంటాయి. శీతాకాలంలోనూ, ఎండాకాలంలోనూ విపరీతమైన చలి, ఎండలు వుండవు. కానీ మే/జూన్ నుండే అప్పుడప్పుడు వర్షాలు పడుతుంటాయి. వర్షాకాలంలో ఈ వనమంతా ఎంతో అందంగా వుంటుంది. ఏప్రిల్, మే మాసాల నుంచి అక్టోబర్ నవంబర్ వరకూ ఈ వనాన్ని దర్శించడానికి అనువైన సమయం.

వనంలో వుండడానికి కొన్ని వసతులున్నాయి కానీ వారాంతాలలో అవి దొరకడం కష్టం. లోపల తిరగడానికి ప్రైవేటు వాహనాలకు అనుమతి వుండదు. అందువల్ల బెంగుళూరు/మైసూరు/ఊటీల నుంచి కార్లకంటే బస్సు ప్రయాణమే మంచిది. సఫారీలాగా వనంలో తిరుగుతూ జంతువులను చూసే వీలుంది. చాలామంది ఈ పనే చేస్తుంటారు. కానీ అనుమతి తీసుకొని ట్రెక్కింగ్ చేసే వీలూ వుంది. అయితే ట్రెక్కింగ్ చేసేవాళ్లు జాగ్రత్తగా వుండాలి. ఏనుగులు, అప్పుడప్పుడూ పులులూ దాడి చేసే ప్రమాదం వుంది. తోడుగా ఒక గైడ్‌ని సమకూర్చుతారు. టెంట్‌లు వేసుకోవడం, చలిమంటలు వేయడం వంటివి నిషిద్ధం.



అడవిలో అక్కడక్కడా వున్న నీటిగుంటల దగ్గరకి జంతువులన్నీ రావడం విశేషం. అటువంటి ప్రదేశాలలో మంచెలు ఏర్పాటు చేయబడ్డాయి. వాటిని అద్దెకు తీసుకొని వుండవచ్చు.

బందీపూర్‌కి అతి దగ్గరలోనే నాగర్‌హోలె, మదుమలై (తమిళనాడు), వైనాడ్ జాతీయవనాలూ వుండడం మరో విశేషం.

కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతులు బావుంటాయి కానీ అవి ఎప్పుడూ ఖాళీగా దొరకవు ముందుగా బుక్ చేసుకుంటే తప్ప. కంట్రీక్లబ్, టస్కర్ ట్రయల్స్ వంటివి కాస్త పైస్థాయి రిసార్ట్‌లు.

అడవిలో నివాసం ఒక అద్భుత అనుభవం. అందులోనూ విశేష వన్యప్రాణి సంపద నిండిన అడవులైతే మరీ అద్భుతమే. కాంక్రీటు అరణ్యాలలో కంప్యూటర్ జంతువులతో విసిగిన వాళ్లకి బందీపూర్ వంటివి ఆనందమయమైన ఆటవిడుపులు. అడవి పిలుస్తోంది.

విజ్ఞాన వీచిక

విజయ్

ఉమ్మి అనగానే మనలో ఒకరకమైన అసహ్యభావం కలుగుతుంది. తక్కువ భావం కలుగుతుంది. అదేదో పనికిరాని పదార్థమనే ఆలోచన వస్తుంది. అసలు నోట్లోంచి ఉమ్మిను బయటకు తీయడం ఒక అసభ్యక్రియగానూ, ఎక్కడబడితే అక్కడ ఉమ్మడం కుసంస్కారంగానూ పరిగణిస్తాం. మిగతా శరీర ద్రవాలన్నిటిలోనూ కాస్త తక్కువ స్థాయి ఆపాదించబడ్డవి మూత్రము... ఉమ్మి.



ఉమ్మిలో ఎంత విషయముంది!

ఉమ్మిని ఉమ్మి అనడంలోనే కాస్త తక్కువతనం కనిపిస్తుంది. కానీ దాన్ని లాలాజలం అనడం కాస్త మెరుగు. సభ్య సమాజంలో లాలాజల స్థాయి ఏమున్నా కానీ, శాస్త్రీయ సర్కిల్స్‌లో మాత్రం దాని స్థానం చాలా ఉన్నతం. కొన్ని రకాల కార్బోహైడ్రేట్లను నోటిలోనే జీర్ణం చేసి, అసలు జీర్ణక్రియకు నాంది పలికేది లాలాజలమే. అలాగే కొన్ని రకాల క్రిముల బారి నుండి మనల్ని రక్షించేదీ లాలాజలమే. ఈ విషయం సూత్రప్రాయంగా ఎప్పటి నుండో తెలిసిందే అయినా దీనిపై కూలంకషంగా పరిశోధనలు జరుగుతున్నాయి.

1950లలోనే లాలాజలంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయి. జీర్ణప్రక్రియకు అవసరమైన ఎంజైములతోపాటు మరెన్నో కీలక పదార్థాలు కూడా లాలాజలంలో ఉన్నట్లు క్రమేపీ వెలుగులోకి వచ్చింది. నోటిలో కొన్ని రకాల ఉపయోగకర బ్యాక్టీరియా అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణాన్ని ఉమ్మి కల్పిస్తుంది. అటువంటి బ్యాక్టీరియా లోపిస్తే నోటి వ్యాధులు అనూహ్యంగా పెరిగే ప్రమాదం ఉంది. ఆ విధంగా లాలాజలం ఇన్‌ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడుతుంది. కేవలం నోటిలోని వ్యాధులనే కాక ఇతర బాహ్య ఇన్‌ఫెక్షన్ల నుండి కూడా మనల్ని కాపాడుతుంది. కుక్కలూ, పిల్లులూ వంటి జంతువులు తమ గాయాలను శుభ్రంగా నాకేస్తాయి. లాలాజలంలోని వ్యాధి నియంత్రణ గుణం వాటికి సహజంగానే తెలుసు!

తాజాగా, వ్యాధుల నిర్ధారణలో లాలాజలం ముఖ్యమైన శరీర ద్రవమని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. శరీరంలోని వ్యాధుల నిర్ధారణకు ఇతర శరీర ద్రవాలైన రక్తం, మూత్రంతోబాటు మలం కూడా ఇంత వరకూ ఉపయోగపడుతూ వస్తోంది. అయితే ఈ మూడూ వేర్వేరు వ్యాధుల నిర్ధారణకు అవసరమౌతాయి. రక్తం 'చిందించ'కుండానే ఉమ్మి పరీక్షలు చేసి వ్యాధులను కనుక్కోవడంలో కొంత ముందడుగు కనిపించింది. కానీ ఈ పద్ధతి ఇంకా ప్రజాదరణ పొందవలసి ఉంది. ఉమ్మితో ఎయిడ్స్, హార్మోన్లు, ఎముకల వ్యాధులను గుర్తించే వీలుందని పరిశోధకుల అంచనా. ఈ అంచనాలు పరీక్షల్లో నిజమని తేలాయి కూడా!

మన నోట్లోని కణాలు నిత్యం లాలాజలంలోకి రాలిపోతూ ఉంటాయి. కాబట్టి లాలాజలంలో మన జన్యుపదార్థమైన డిఎన్ఎ సులభంగా లభిస్తుంది. ఈ విధంగా లభించే డిఎన్ఎ ఎన్నో రకాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధి నిర్ధారణే కాక నేర నిర్ధారణలోనూ లాలాజలం ముఖ్యపాత్ర పోషిస్తుంది.

మైక్రోచిప్‌ల విప్లవం వచ్చాక పరిశోధకుల్లో మరో ఆలోచన వచ్చింది. సూక్ష్మ చిప్‌ను పంటి మీద అమర్చితే, అది సూక్ష్మ పరీక్షా కేంద్రంగా పనిచేస్తుంది. అలా పంటి మీద అతికించిన చిప్ లాలాజలాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ రేడియో సంకేతాల ద్వారా మన ఆరోగ్యపరిస్థితిని తెలియజేస్తుంది. ఆ దిశలో కూడా గణనీయమైన అభివృద్ధి జరిగింది. త్వరలో ఇటువంటి చిప్‌లు అందుబాటులోకి రానున్నాయి. మనం క్రమబద్ధంగా నోటిని శుభ్రపరచుకోవడం దగ్గర నుండి ఎటువంటి ఆహారాన్ని తీసుకుంటున్నామో, దాని ప్రభావం ఎలా ఉంటుందో, తద్వారా ఆరోగ్య స్థితి ఏమిటి అన్నది రోజువారీ నివేదికలా తయారై, మనం పడుకోబోయే ముందు చదువుకోడానికి సిద్ధంగా ఉంటుంది!

అయితే, అన్ని లాలాజలాలు అన్ని జీవులకి ఉపయోగకరంగా ఉండవు. ఎలుకలూ, ఉడతలూ, కుక్కలూ, కోతుల వంటి జంతువుల లాలాజలంలో వ్యాధికారక క్రిములుంటె ...అవి మనల్ని కరిస్తే మనకి ప్రమాదం. రేబీస్ వంటి వ్యాధులు సంక్రమించేది ఇలాగే!

విషపు పాములలో విషం కూడా లాలాజలమే. దోమలు, గబ్బిలాల లాలాజలం రక్తాన్ని గడ్డకట్టనీయదు. వాటి లాలాజలంలో హీమోలైసిన్ అనే ఎంజైము ఉంటుంది. అవి రక్తాన్ని తాగుతాయి కాబట్టి రక్తం గడ్డ కట్టకుండా ఈ ఏర్పాటు.

ఏవో కొన్ని భయాందోళనల్లో తప్ప నిత్యం, నిరంతరం లాలాజలం ఊరుతూ ఉంటుంది. ఒక లెక్కప్రకారం మనం దాదాపు 300 మిలీ లాలాజలాన్ని రోజూ మింగుతుంటాము.

మనం తృణప్రాయంగా ఊసి పడేసే ఉమ్మిలో ఇంత విషయముంది మరి.



దేవులపల్లి పాటల తోట

ఓ మంచి పుస్తకం

తెర

సమున్నత కవితా శిఖరం దేవులపల్లి కృష్ణశాస్త్రి మనోజ్ఞ గీతాలు మధుర జ్ఞాపకాలుగా తెలుగు తెరకు పరిమళం అద్దాయి. సెలయేటి పరుగులూ, చిరుగాలి తరగలూ, మామిడి చిగుళ్లూ, కోకిల రాగాలూ, నీలిమేఘాలు ... కలబోసుకున్న కమనీయ గీతార్ణవం దేవులపల్లి. తీయని వేదనను ఆలపించడంలో ఆయనకు ఆయనే సాటి. దాదాపు అయిదు దశాబ్దాలకు పైబడిన కాలంలో ఆయన కలం వెలువరించిన సినీగీతాలను విశాలాంధ్ర ప్రచురణాలయం వారు ఇప్పుడు అందించారు. మేఘమాల, గోరింట అనే రెండు భాగాలుగా వున్న ఈ పాటల సంపుటాన్ని కృష్ణశాస్త్రి సాహిత్యంలో మూడవ సంపుటంగా తీసుకొచ్చారు. భావ కవితాచక్రవర్తి దేవులపల్లిని సినిమా పాటల ప్రపంచంలోకి ప్రవేశపెట్టిన వాడు బిఎన్‌రెడ్డి. తెలుగు సినిమా చరిత్రలో సాటిలేని కళాఖండంగా నిల్చిపోయిన 'మల్లీశ్వరి' ఇందుకు ఆరంభ వాచకం కావడం అద్భుతమైన విశేషం. ఆ చిత్రంలోని 15 పాటలూ ఆయనే రాశాడు.

పరుగులు తీయాలి/గిత్తలు వురకలు వేయాలి/ బిరబిర చరచర పరుగున పరుగున వూరు చేరాలి/ మన వూరు చేరాలి' అంటూ సాగే పాట పల్లెలోకి మనమే ప్రవేశిస్తున్నామన్న అనుభూతి కలిగిస్తుంది. ముగింపులోకి వచ్చే సరికి 'అవిగో అవిగో నల్లని మబ్బులు గుంపులు గుంపులు/ తెల్లని కొంగలు బారులు బారులు' వంటి చరణాలు వుర్రూతలూగిస్తాయి. ఈ సంపుటానికి మకుటంగా అమరిన మేఘమాల పాట 'మనసు తెలిసిన మేఘమాలా/ నా మనసు బావకు చెప్పిరావా' అని నాయిక 'మనసు తెలిసిన మేఘమాల/ మరవలేనని చెప్పలేవా' అని నాయకుడు పాడుకోవడం ఘంటసాల భానుమతిల కంఠస్వరాలలో వినడం అదో గొప్ప అనుభూతి. ఇలాంటిదే మరో విషాద గీతం 'ఔనా నిజమేనా'. ఇందుకు భిన్నమైన ఆనంద శ్రుతి 'మనసులన మల్లెల మాలలూగెనే/ కన్నుల వెన్నెల డోలలూగెనే' భానుమతి పాటలన్నిటిలోనూ మృదు మధురమైందిగా నిలిచిపోవడానికి దేవులపల్లి వారి పదాల పోహళింపు ఎంతగా దోహదం చేసిందో ఈ పుస్తకం చూస్తే తెలుస్తుంది.

తర్వాత చెప్పుకోదగింది బిఎన్‌రెడ్డి తీసిన 'బంగారు పాప' పాటలు. 'ధళాంగి ధకధిమి తోల్‌బొమ్మ/ దీని తమాష చూడవే కీల్‌బొమ్మ' అనే పాటలో బోలెడు వేదాంతం, యవ్వన మధువనిలో/వెన్నెల పువ్వుల వుయ్యాల' అనే పాటలో ప్రేమ తొణికిసలాడతాయి. భాగ్యరేఖ లో కూడా చాలా పాటలు రాసినప్పటికీ వాటిలో 'నీవుండేదా కొండపై/ నా స్వామి నేనుండేదీనేలపై' అన్న భక్తి గీతం బాగా ప్రసిద్ధికెక్కింది. 'పూజా ఫలం'లో 'ఇది మల్లెల వేళైనా ఇది వెన్నెల రేయైనా/ నిదురరాదు కనులకు, శాంతిలేదు మనసుకు/ మదిలో వేదన ఏదో కదిలె రాధకు' అన్న పాట చిత్రంలో సందర్భానికి తగినట్టు చాలా బరువుగానూ భక్తిగానూ సాగుతుంది. 'రాజమకుటం'లో 'సడిసేయకో గాలి సడిసేయబోకే/బడలి ఒడిలో రాజు పవ్వళించేనే' అన్నది ఇప్పటికీ వీనుల విందు చేస్తూనే వుంది. 'భక్త శబరి'లో 'ఏమి రామకథ శబరీ శబరీ/ ఏది మరియొక సారి' కూడా బావుంటుంది. (తర్వాత బాపు 'సంపూర్ణ రామాయణం'లో 'ఎందుకో కొలను నీరు ఉలికి నీరు ఉలికి ఉలికి పడుతుంది' అనే అద్భుతమైన గీతం కూడా ఆయనే రాశారు. ఆ తర్వాత ఎన్టీఆర్ మరోసారి తీసిన 'శ్రీరామపట్టాభిషేకం'లో ఇదే పాట మరో విధంగా రాశారు)

'సుఖదు:ఖాలు'లో పాటలతో కృష్ణశాస్త్రి



వెల : 75/-
పేజీలు : 166
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, అబిడ్స్& సుల్తాన్ బజార్, హైదరాబాదు, కాకినాడ, గుంటూరు, అనంతపురం, హన్మకొండ, తిరుపతి, కరీంనగర్.

కలం కొత్త పుంతలు తొక్కింది. 'మేడంటే మేడా కాదు గూడంటే గూడూ కాదు' అంటూ అప్పుడే పైకి వస్తున్న ఎస్‌పిబాలసుబ్రహ్మణ్యం తన గురువు కోదండపాణి ట్రేడ్‌మార్క్ దప్పుతో పాడిన పాట అలవోకగా సాగుతుంది. ఆ సినిమాలో 'ఇది మల్లెల వేళయనీ/ ఇది వెన్నెల మాసమనీ/ తొందరపడి ఒక కోయిల/ ముందే కూసింది/ విందులు చేసింది, కసిరే ఎండలు కాల్చుననీ/ముసిరే వానలు ముంచుననీ/ ఎరగని కోయిల ఎగిరింది/విరిగిన రెక్కల ఒరిగింది' అంటూ సాగే ఈ పాట మోసపోయే అమాయకులకు శాశ్వత అశ్రు నివాళి. ముందే కూయడం, తొందరపడిన కోయిల వంటివి కొత్త ప్రయోగాలుగా స్థిరపడ్డాయి. కె.విశ్వనాథ్ తొలిదశలో తీసిన చిత్రం 'వుండమ్మా బొట్టుపెడతా'లో సంక్రాంతిని చిత్రిస్తూ 'రావమ్మా మహాలక్ష్మి రావమ్మా' తెలుగుదనానికి చిరునామాగా మిగిలిపోయింది. ఈ చిత్రంలో ఇతర పాటలు కూడా ముమ్మూర్తులా కృష్ణశాస్త్రీయాలే. కరుణరసానికి పేరెన్నిక గన్న ఆయన 'అమాయకుడు' చిత్రంలో 'మనిషైతే మనసుంటే/ కనులు కరగాలిరా/ కరుణ కురియాలిరా/కురిసి జగతి నిండాలిరా' అంటూ ఆ భావాన్ని అక్షరీకరించారు. 'కలసిన మనుషులు'లో 'ఒక్కక్షణం' అన్న పాట నర్మగర్భ శృంగారం.

గోరింట అన్న రెండవ భాగం 'ఏకవీర' చిత్రంలో 'ప్రతిరాత్రి వసంత రాత్రి/ ప్రతిగాలి పైరగాలి/ బ్రతుకంతా ప్రతినిముషం పాటలాగ సాగాలి/ప్రతినిముషం ప్రియా ప్రియా పాటలాగ సాగాలి' అంటూ ఘంటసాల బాలు కలసి పాడిన ఆ పాట ఒక తియ్యని అనుభూతి. 'మాయని మమత'లో 'రానిక నీ కోసం/ సఖీ/ రాదిక వసంత మాసం' అనే పాట అంతే బరువైందిగా వుంటుంది. ఇలా ఏకకాలంలో నవరసాలను పోషించే గీతాలను సమశక్తితో అల్లడం ఆయనకే చెల్లుతుంది. 'అమ్మ మాట'లో 'ఎంతబాగ అన్నావు/ ఎవ్వరు నేర్పినమాటరా/ వేలెడంత లేవురా/ వేదంలా విలువైన మాట' అంటూసాగే పాట ప్రతి తల్లి ఏదో ఒక తరుణంలో తన బిడ్డలను గురించి మురిసిపోయే భావనకు గీతాకృతి. 'జగత్ కిలాడీలు' చిత్రంలో మరో మంచి పాట 'ఎగిరే పావురమా, దిగులెరుగని పావురమా'. 'భక్త తుకారాం'లో 'ఘనా ఘన సుందరా' మరో రాగసుధారస భక్తిగీతం.

'తెరచి యుంచేవు సుమా/పొరబడి నీ హృదయమూ, గొంతు పాడితే చాలునా/ గుండెలో రాగముండాలి, మాట చాలదా,మనసు చాలదా/ మాటలోని మనసులోని మమత తెలియదా' వంటివి మనుసు దినుసుపై ఆయన చేసిన ప్రయోగాలు. చీకటి వెలుగులో డబుల్ రికార్డుగా సాగే 'చీకటి వెలుగుల కౌగిటిలో / చిందే కుంకుమ వన్నెలు' అన్నది ఒక ప్రకృతి సౌందర్య వర్ణనలో ప్రేమ పారవశ్యాన్ని మేళవించిన పాట. 'బలిపీఠం' చిత్రంలో 'కుశలమా నీకు కుశలమేనా/ మనసు నిలుపుకోలేక మరీ మరీ అడిగాను/ అంతే, అంతే' వంటివి చిన్న చిన్న పదాలతో అలవోకగా సాగే తేట తెలుగు పాటలు.

'గోరింటాకు' లో 'గోరింట పూసింది, కొమ్మ లేకుండా/ మురిపాల అరచేత మొగ్గ తొడిగింది' పల్లెపదాలను గుర్తు చేసే తెలుగుదనం తొణికిసలాడుతుంది. అసలు తెలుగుపైనే 'పాడనా తెలుగు పాట/ పరవశనై నే పరవశనై/ మీ ఎదుట మీ పాట(అమెరికా అమ్మాయి)లో అందించారు. అఖండ విజయం సాధించిన కార్తీక దీపం లో సెంటిమెంటల్ గీతం' ఆరనీకుమా ఈ దీపం/ కార్తీక దీపం. ఈ పాటలో ఆయన ఆకాశాన నక్షత్రాలు అక్కడ ముత్తయిదువులు పెట్టిన దీపాలని వూహ చేస్తాడు! చివరలో చెప్పుకోవలసింది 'శ్రీ రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్'లో 'నా పేరు బికారి, నా దారి ఎడారి, మనసైన చోట మజిలీ, కాదన్న చాలు బదిలీ/ విసుగు రాదు, ఖుషీ పోదు/ వేసట లేనేలేదు/ అసలు నా మరోపేరు ఆనంద విహారి'.

ఇలాంటి ఎన్నెన్నో గొప్ప గీతాలను గుర్తు తెచ్చే పాటల తోటలో విహరించాలంటే ఈ పుస్తకం చూడాల్సిందే. పాటలకు సంబంధించిన వివరాలు, తేదీలు ఇచ్చివుంటే పాఠకులకు మరికొంత ఉపయోగంగా వుండేది.

డెవలపింగ్ అభిమానులు

డా॥ జె.పి. వైద్య

మేం చూసి నాలుగు నెలలకు పైగా అయినా ఇంకా 'సదా బహార్' మనసుల్లో ఫ్రేమ్ -బై-ఫ్రేమ్ జ్ఞాపకం వుంది. అప్పటికి! ఇప్పటికి కూడా!
'హు! మరి...'
ఈసారి నావంతు. మా వాళ్లందరూ అప్పటికే నాలుగైదు సార్లు చూశారు రాజ్‌కపూర్ 'సంగమ్'. అందరికీ వినీ, వినీ నోటికొచ్చేశాయి పాటలన్నీ. తెలీని విషయం పాటల 'అర్థం'... రాగాల సంగతి...అసలు 'సంగమ్' చూస్తామా లేదా అనే అతి పెద్ద క్వశ్చన్ మార్క్ మా అందరి మొహాలవైపు నుంచి 'అమ్మ' మొహంలోనూ తొణికిసలాడసాగింది.
'...సంగమ్ అంటే ఏమిటి?' నాన్నగారి సీరియస్ ప్రశ్న.
అప్పటికే కాస్తంత 'పుస్తకాల పురుగు' అని పేరు తెచ్చుకున్న నేను హుషారుగా చెప్పాను 'సంగమ్ మీన్స్ యూనియన్'.

'సంగమ్'


'దోస్తీ'

మా చిన్నప్పటి రోజుల్లో ముచ్చట్లన్నీ నేడు 'ఈస్ట్‌మన్ కలర్లో' గోల గోల చేస్తూ అలల్లా తరుముకొస్తుంటాయి. ఇంటి వాతావరణం అంతా చాలా స్ట్రిక్ట్‌గా ఎంతో క్రమశిక్షణతో వుండేది.

తలకు రాసుకున్న కొబ్బరినూనె ధారల్లా ఫాలభాగం మీద జాలువారినా ఫర్వాలేదుకాని, కేశాలు శోభన్‌బాబుకులాగా రింగులు తిరుగుతూ నుదుటి మీదకి రాకూడదు. చడ్డీ కాస్తంత కిందికి జారినా ఫర్వాలేదు కాని చొక్కా గుండీలు లక్షణంగా వుండాలి.

క్రమశిక్షణకు విరుద్ధంగా నవ్వులూ, పువ్వులూ వుండేవి. అందుకే ఇంటికి అతిథుల వరద వచ్చినా, అందరూ తెగ ఆశ్చర్యపడిపోయి 'గిదేందిరా? గీ కొంపల అంత విచిత్రంగ వుంది. అందరు తెల్లారితే పరీచ్చలున్నట్టు తలకాయలు కిందికి పెట్కొని సీరియస్‌గ చద్వుతున్రు...మల్ల గంట గంటకు ఖీ:ఖీ:ఖీ అని కప్పులేశి పోయేట్లు నగుతున్రు... ఏం సమజుకొస్తలేదు గీ కొంపల తర్వాయి..." అని కంగారు పడేవాళ్లు.

తరాలు మారాయి. కాని పద్ధతులు మారలేదు.

అప్పటికీ ఇప్పటికీ మా ఇంటి లెక్కలు 'సేమ్ టు సేమ్'.

సంవత్సరానికి ఒకటి లేక రెండు సినిమాలు మాత్రమే మా వాటా! ముచ్చటగా మూడో సినిమా కోసం మేము మూడు చెరువుల నీళ్లు తాగి, బోదురుకప్పల్లా ఇంతింత బాన పొట్టలు చేసుకొని ఇల్లంతా 'డిసిప్లీన్'గా తిరిగేవాళ్లం. కంటి అద్దాలనుంచి వస్తున్న నవ్వునాపుకుంటూ నాన్నగారు మెల్లగా అడిగేవారు 'వాటీజ్ ది మ్యాటర్?' అనీ!

మేం వెంటనే 'ఫ్రంట్ ప్రొటెక్షన్ రో' లో చిన్నారి చెల్లెల్ని తోసేసేవాళ్లం.

పెద్ద పెద్ద కళ్లు బెదురుతుండగా ముద్దు ముద్దుగా, అక్షరాలకోసం తడుముకుంటూ ... 'సినిమా సినిమాకెళ్లాలి...' అనేది.

నాన్నగారు అద్దాలు తీసి, తుడుచుకొని మెల్లగా అడిగేవారు.

'...ఓహో! మొన్న చూశారుగా? ఏం సినిమా అదీ?' ...

బెదిరేకళ్లకు సపోర్టింగ్‌గా తమ్ముడు జారుతున్న చడ్డీని పొజిషన్‌లోకి లాక్కుంటూ 'సపోర్టింగ్ ఆక్టర్ రోల్' నిభాయించేవాడు...

'...అది...అది...అలీబాబా నలభై దొంగలు...'

మేం చూసి నాలుగు నెలలకు పైగా అయినా ఇంకా 'సదా బహార్' మనసుల్లో ఫ్రేమ్ -బై-ఫ్రేమ్ జ్ఞాపకం వుంది. అప్పటికి! ఇప్పటికి కూడా!

'హు! మరి...'

ఈసారి నావంతు. మా వాళ్లందరూ అప్పటికే నాలుగైదు సార్లు చూశారు రాజ్‌కపూర్ 'సంగమ్'. అందరికీ వినీ, వినీ నోటికొచ్చేశాయి పాటలన్నీ. తెలీని విషయం పాటల 'అర్థం'... రాగాల సంగతి...అసలు 'సంగమ్' చూస్తామా లేదా అనే అతి పెద్ద క్వశ్చన్ మార్క్ మా అందరి మొహాలవైపు నుంచి 'అమ్మ' మొహంలోనూ తొణికిసలాడసాగింది.

'...సంగమ్ అంటే ఏమిటి?' నాన్నగారి సీరియస్ ప్రశ్న.

అప్పటికే కాస్తంత 'పుస్తకాల పురుగు' అని పేరు తెచ్చుకున్న నేను హుషారుగా చెప్పాను 'సంగమ్ మీన్స్ యూనియన్'.

ఒక్కొక్క మాట చెంపమీద లాగి ఈడ్చికొట్టినట్టు నాన్నగారి జవాబు వచ్చింది

ఒక్కొక్కమాట...నింపాదిగా...ఒత్తి పలుకుతూ...సౌమ్యంగానే!

-'ఈ వయస్సులో సంగమ్‌లూ, బోల్ రాధా బోల్‌లూ, ప్రేమ పత్ర్‌లూ ఎందుకూ? అంతకన్నా వెళ్లి దోస్తీ చూడండి! మంచులో పడి దొర్లే సీన్లకన్నా స్నేహం విలువ ఏమిటో తెలుసుకోవడం మంచిదికదా? ఆ..!'

విషణ్ణ వదనాలతో, కాళ్లు రాసుకుంటూ మేం 'జీ హుజూర్...' అన్నట్టు వెనక్కి వచ్చేశాం.

అమ్మ మమ్మల్ని చూసి తల బాదుకున్నది.

చెల్లెలు పలకరిస్తే భోరు మనేలా వుంది. ఇల్లంతా 'ఫుల్ ట్రాజెడీ...' సాయంత్రం సీను మారిపోయింది.

నాన్నగారు అందరినీ దగ్గరకు తీసుకొని 'ఛలో! సంగమ్ చూద్దాం' అన్నారు.

అప్పుడు 'భోరు'మనని చెల్లాయి ఎందుకో భోరున ఏడ్చింది.

ఆ తర్వాత చాలా రోజులకు రాజ్ కపూర్ చేతినుంచి నేను 'ఫస్ట్ ప్రైజ్'గా 'వెస్టన్ టీవీ సెట్' అందుకున్నాను.

రాజ్‌కపూర్, నర్గీస్, శంకర్ జైకిషన్, శైలేంద్ర, హస్రత్ జైపురి అందరూ నేస్తాలైపోయారు.

'జహా మై జాతీ హు వహీ చలే ఆతే హో
ఏ తో బతావో కే తుమ్ మెరే కౌన్ హో'
(నేనెక్కడికి వెళ్లినా, అక్కడే తారట్లాడుతూ వస్తావూ..
ఇంతకీ చెప్పవయ్యా బాబూ... నువ్వు నాకేమవుతావనీ?)
అంటూ వేసే ప్రశ్నలు అర్థం కాసాగాయి.

'ఏ రాత్ భీగీ భీగీ' అంటూ ఆవిడే మా 'జిందగీ'లోకి వచ్చేశారు.

'ఆవారా హు' అని పాడుకోడానికి అస్సలు కుదరలేదు.

'ఈ చక్ దానా ... బీచక్ దానా' అంటూ పాఠాలు నేర్చుకోలేదు. కానీ, జీవితం నిండా సంగీతం, సాహిత్యం, అడవులూ, అడవి జంతువుల ఎడ అనురాగం, పాత కోటలూ, నేలరాలిన ఆకులతో నేస్తం, పాత చిరుగుల పుస్తకాలతో నేస్తం, చుక్కలు నిండిన రాత్రుల్లో కవితలతో చిందులాటలూ, ఎంతటి సుదూర ప్రయాణాలైనా తప్పనిసరిగా వెంట వుండే బైనాక్యులర్స్, కెమెరా, స్కెచ్ బుక్, ఉర్దూ కవితల, షేర్ షాయరీల డైరీ...ఇదీ జీవితం!" ఇదంతా కళ్లు మూసుకొని వింటున్న పిల్లిగడ్డం మనిషి, కళ్లు తెరవకుండానే చెప్పాడు...'అయ్యా! ఇదంతా, ఇలాగే, ఈ స్టైల్లోనే రాసి ఇవ్వండి! అది ఇచ్చేదాకా ఇక్కడ్నించి కదలను'...

ఇదంతా సినిమా సీను కాదు!

సైలెన్స్...! లైట్స్ ఆన్..ట్రాలీ మూవ్...కెమెరా...యాక్షన్..! గోల అంత కన్నాకాదు.

ఇది అసలు సిసలు దునియా!

భారతీయ సినీ మాయా నగరిలో చిత్ర విచిత్రాలెన్నెన్నో!

వాటితో పరిచయం...ఆత్మీయ పుష్పపరాగ స్నేహం!

మనిషిలో అంతర్లీనంగా బంధితుడై వుండే విశాల ప్రపంచమే కవి!

హిందీ చలన చిత్ర పరిశ్రమలో ఆత్మీయులైన కవుల కవితా వరద లక్షల కోట్ల రసికులను 'బర్సాత్'తో ముంచెత్తింది.

శైలేంద్ర, హస్రత్ జైపురీ, షకీల్ బదాయూనీ, నీరజ్, సమీర్, కైఫీ ఆజ్మీ, సాహిర్ లుధ్యానీ, మజరూహ్ సుల్తాన్‌పురీ, ఆనంద్ బక్షీ, ఇంకా ఎందరెందరో...!

ఆత్రేయ, సినారే, ఆరుద్ర, దాశరథి, పింగళి, సముద్రాల, కొసరాజు, అనిసెట్టి, దేవులపల్లి, బైరాగి, శ్రీశ్రీ, మల్లెమాల, వేటూరి, తోలేటి, సుద్దాల...ఎందరో!!

చెల్లెలి కాపురం- 1971 కోసం సి.నారాయణరెడ్డిగారి భాషా సాహిత్యపు అందాలు గమనించండి. ఒక నర్తకి నాట్య ప్రావీణ్యాన్ని సవాల్ చేస్తూ కవి గానం చేసిన గాత్రంలోని భావం, ఔచిత్యం, అనుభూతి...అంతా అద్వితీయం.

"చరణ కింకిణులు ఘల్లుఘల్లుమన
కరకంకణములు గలగలలాడగ
అడుగులందు కల హంసలాడగా
వినీల కచభర విలాస బంధుర
తనూలతిక చంచలించిపోగా...
ఆడవే మయూరీ...
నటనమాడవే మయూరీ..."

శ్రీశ్రీగారి 'తెలుగు వీర లేవరా'లోని ప్రకంపనలు...'కలకానిది విలువైనది-బ్రతుకు' (వెలుగు నీడలు) లోని


'మూగ మనసులు' చిత్రంలో అక్కినేని

ఆర్ధ్రత...

దాశరథి కలం చేసిన ఉర్దూ జిలుగుల పలుకులు-
'ఖుషీ ఖుషీగా నవ్వుతూ' (ఇద్దరు మిత్రులు)
మనసుకవి 'ఆత్రేయ' -'ముద్దబంతి పూవులో
మూగకళ్ల వూసులో (మూగ మనసులు)
దేవులపల్లి గారి 'ప్రతి రాత్రి వసంత రాత్రి
ప్రతి గాలి పైరగాలి' (ఏకవీర)
ఎన్నని ముచ్చటించుకుందాం!

'చందన చర్చిత నీల కళేబర పీతవసన వనమాలీ' లాంటి హాంటింగ్ అష్టపదుల దగ్గర్నించి, ఒకే ఒక సినీ తీరంతో -సినీ ప్రపంచంలోనూ రసిక సినీ దర్దీ గుండెల్లో గూడు కట్టుకున్న గుంటూరు శేషేంద్ర శర్మ సదాబహార్ గీతం -'నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది...

కన్నుల్లో నీరు తుడిచి కమ్మని కల ఇచ్చింది'

వరకు వందలు, వేల సంఖ్యలో ప్రతి గుండెల్లోనూ 'నాదం-స్వరం-మనస్సున మనసైపోయి' గీతాలు మనల్ని కట్టి పారేశాయి.

కుటుంబ నియంత్రణ సిగ్నల్‌లాగా రెండు లేక మూడు సినిమాలతో ప్రారంభమైన సినీ దర్దీ మనుషుల జీవితాల్లోనూ సంగీతం 'జాదూ' మాయ దండం తిప్పినట్టైంది.

జమానా మారిపోయింది.

వెండితెర మీది బొమ్మలు స్పైడర్‌మ్యాన్‌లా పాకి, టామ్ అండ్ జెర్రీలై, చిన్న 'చిద్విసాలపు' ఇడియట్ బాక్స్‌లో దూరాయి.

బుడుగులు, సీగానపెసూనాంబలు' వాళ్ల 'పప్పా'-'దాద్'లను 'సంగమ్'-'దోస్తీ' గురించి అడగకపోవచ్చు. వాళ్లు పడుకున్నాక నేటి మోడర్న్ 'బుడుగులు' చాలా తెలివిగా, చానెల్స్ మార్చే మహాన్ కళాకారులు!

అది పోకిరి కావచ్చు...ఆఖర్న ఘటోత్కచ' కూడా కావచ్చు. అలనాడు ఆ తరం 'మాయాబజార్' ఘటోత్కచ ను కళ్లార్పకుండా చూశారు. ఈ తరం 'బుల్లి తెర' ఘటోత్కచను నమిలిపారేస్తే ఏంటంటా ? ఆర్ దే నాట్

'చిట్టిపొట్టి చిన్నారి దెవలపింగ్ అభిమానులూ?'

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.

ఫోన్ : 08732223622







హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031

బాబు పెందలాడే పడుకోవాలంటే...

మా బాబు వయస్సు 7 సంవత్సరాలు. రాత్రి పూట త్వరగా నిద్రపోడు. దీనివల్ల స్కూల్‌కి త్వరగా వెళ్ళలేకపోతున్నాడు. స్కూలు నుంచి వచ్చి పడుకుంటాడు. రాత్రుళ్లు ఆడుతుంటాడు. ఏం చెయ్యాలో సలహా ఇవ్వగలరు?

- లక్ష్మి, నంద్యాల.

పిల్లలందరూ ఒకే టైముకి పడుకోవాల్సిన నియమం పెట్టడం మంచిదికాదు. ఒకరు పది గంటలు నిద్రపోతే ఇంకొకరు ఏడు గంటల నిద్రతోనే పూర్తి విశ్రాంతి పొందుతారు. మీరు దీన్ని దృష్టిలో పెట్టుకొని నిద్రా సమయాన్ని నిర్ణయించుకోండి. నిద్ర కూడా పిల్లలకు ఆనందాన్నిచ్చేలా ఉండాలి. చిరాకు పడటం తిట్టడం చేయవద్దు. మంచి కథలు చెప్పడం, చెప్పమనడం, పాటలు పాడుతూ, తనతో పాడిస్తూ నిద్ర పుచ్చడం అలవాటు చేయండి. స్కూలు, స్నేహితులకు సంబంధించిన కబుర్లు చెప్పమనండి. ఉదయం ఏ టిఫిన్ చెయ్యాలో అడిగి మరీ పడుకోబెట్టండి. ఉదయం టిఫిన్ రడీ అనగానే టక్కున లేచి స్కూల్‌కి తయారవుతాడు. 'వెరీ గుడ్...! చక్కగా రడీ అయ్యావు. చాలా మంచి పిల్లాడివి' అనండి. పగలు ఎక్కువసేపు పడుకోనివ్వకండి. స్కూలు నుంచి రాగానే ఒక గంట పడుకోనివ్వండి. తర్వాత లేపి ఆడుకోమనండి. టైముకి పడుకునేలా పిల్లల మనసుని సిద్ధం చేయండి. అలా కొన్ని రోజులు అలవాటు చేయడం వల్ల ఆ సమయానికి చక్కగా నిద్రపోతారు.

అవే కలలు... అవే ఆలోచనలు

నాకు సెక్స్ మీద ఎక్కువగా కలలు వస్తాయి. కల రాకపోయినా ఊహించుకునేంతగా



దిగజారి పోయాను. ప్రవేయిటుగా బి.ఎ. 2వ సంవత్సరం చదువుతున్నాను. చదువు చదవాలనిపించదు. ఫస్టియర్‌లో 6 సబ్జెక్ట్స్‌కి 5 సబ్జెక్ట్స్ ఆగిపోయాయి. ఇప్పుడు సెకెండ్ ఇయర్‌లోకి వచ్చాను. ఎలా చదవాలో తెలియడం లేదు. పుస్తకం తీస్తే ఏవేవో ఆలోచనలు. మంచి సలహా ఇవ్వగలరు?

- మహేష్, భద్రాచలం.

టీనేజ్‌లో సెక్స్ కలలు రావడం సహజమే. కలలు మన మనస్సులో అంతర్లీనంగా దాగి వుండే ఆలోచనలకు, కోరికలకు మూలం. మనం అనుకోనివి.. పొందలేనివి.. సాధించలేనివి కలల్లో ఎక్కువగా వస్తాయి. కలలు రావడం ఆరోగ్య లక్షణమే. అతిగా కలలు కనడం, నిద్రాభంగం కలగడం మంచి లక్షణాలు కావు. వాస్తవాన్ని మరచి రోజంతా ఊహించుకుంటూ గడపడం ఆరోగ్యకరమైన లక్షణం కాదు. ముందు మీ లక్ష్యం ఏమిటో తెలుసుకోండి. మీ లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో మీ శక్తియుక్తులను వినియోగించండి. మీ కోర్కెల సాధనకు ఒక నిర్దిష్టమైన ప్రణాళికను తయారు చేసుకొని దాని ప్రకారం మీ లక్ష్యాన్ని చేరుకోండి. ఎక్కువగా స్నేహితులతో కలిసి చదువుకోండి. ఖాళీ ఉంటే కంప్యూటర్ నేర్చుకోండి. కౌన్సెలింగ్ సైకాలజిస్టుని కలిస్తే మీ ఆలోచనా విధానాన్ని మారుస్తారు.

ఈ పరిస్థితుల్లో వివాహం చేసుకోవచ్చా!

అతను మంచివాడు కాదని తెలిసి విడిపోయాను. అతని సుఖవ్యాధులు నాకూ అంటుకున్నాయి. ఒకటి రెండు సార్లు అబార్షన్లు చేయించుకున్నాను. ఇంట్లో పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో నేను వివాహం చేసుకోవచ్చా! సలహా ఇవ్వగలరు?

-మౌనిక, పెద్దాపురం.

చదువుకున్న అమ్మాయివి. ఏదో క్షణికావేశంలో తప్పు చేయడం కాదు. తెలిసికూడా తప్పు చేస్తూ అబార్షన్లు చేయించుకున్నానని రాశావు. సమాజం, పెద్దలు ఏర్పరిచిన కట్టుబాట్లు, నైతిక విలువలను చాదస్తంగా ఈనాటి పిల్లలు కొట్టి పారేస్తున్నారు. పెద్దలు అనుభవంతో చెప్పిన నీతినియమాలను తీసిపారేసి, ఇటువంటి పోకడలను అనుసరించి బంగారంలాంటి జీవితాన్ని చేతులారా పాడుచేసుకుంటున్నారు. అతని సుఖవ్యాధులు నీకు వచ్చినట్టు అనుమానంగా ఉంది కాబట్టి ఆలోచనలో పడ్డావు. కాని ఏమి లాభం? చికిత్స మొదలు పెడతారు. అవసరమనుకుంటే ఒకసారి కౌన్సిలింగ్ సైకాలజిస్ట్‌ని కలువు.

వినపడి చావదే...?

నాకు పదేళ్ళ వయస్సు నుంచి అతి తక్కువ స్థాయిలో వినికిడి సమస్య ఉంది. వయస్సుతో పాటు సమస్యా పెరుగుతోంది. నరాల బలహీనత వల్ల ఇలా జరుగుతోందని డాక్టర్లు చెప్పారు. నాకు ప్రస్తుతం 58 సంవత్సరాలు నిండాయి. రిటైరయ్యాను. వినికిడి సమస్య వల్ల సామాజిక సమస్యలతో అధికారులను కలుసుకోవడం ఇబ్బందిగా ఉంది. ఇంట్లో ఫోన్ మోగితే ఫోన్ ఎత్తి మాట్లాడలేకపోతున్నాను. ఈ మానసిక గందరగోళ నివారణకు మీ నుండి సలహా కోరుతున్నాను. ఇవ్వగలరు.

సాంబశివరావు, తిరుపతి.

మీలో శారీరక సమస్య ఉన్నది. అది అలాగే ఉంటుందని మీకు తెలుసు. మీరు గందరగోళానికి, భయానికి స్వస్తి చెప్పి, వాస్తవాన్ని, వాస్తవంగానే ఉన్నదాన్ని ఉన్నట్లుగానే దర్శించగల్గితే మీరు మానసికంగా దృఢంగా ఉండగల్గుతారు. వినబడదనే భావనను విడనాడండి. మీలో మీకు మాత్రమే స్వంతమైన చక్కని శక్తి సామర్థ్యాలు ఉంటాయి. వాటిని తెలుసుకొని బయటకు లాగినప్పుడు మీరు అనుకున్న దానికన్నా మేలైన సామర్థ్యాన్ని చూపగలరు. ఫోన్‌లో మాట్లాడినా, ఎవరి దగ్గర మాట్లాడినా కొద్దిగా గట్టిగా మాట్లాడమని చెప్పండి. వినిపించకపోతే మరలా చెప్పమనండి. చెప్పమనక పోవటమే సమస్య. రిలాక్సేషన్ టెక్నిక్స్‌ని ప్రాక్టీసు చేయండి. కౌన్సెలింగ్ సైకాలజిస్టుని కలవండి.



పొట్లకాయ-కందిపప్పుకూర

కావలసిన వస్తువులు :

పొట్లకాయ- ఒకటి
కందిపప్పు- ఒక కప్పు
పచ్చిమిర్చి- కొంచెం
అల్లం - తగినంత
నూనె- పెద్దగరిటెడు
ఉప్పు - సరిపడా

తయారుచేసే విధానము :

పొట్లకాయ పైపొట్టు గీరుకొని కడిగి ముక్కలు చేసుకోవాలి. కందిపప్పు గిన్నెలో వేసుకొని కడిగి కొంచెం నీళ్లు పోసి బద్ద బద్దగా ఉడక బెట్టి పక్కన పెట్టుకోవాలి. బాండీలో నూనెపోసి పొయ్యిమీద పెట్టాలి. కాగాక పోపువేసి ఉల్లిముక్కలు వేసి కాస్త వేగనివ్వాలి. తరువాత పొట్లకాయ ముక్కల్లో ఉప్పు వేసి పిండి ముక్కలను బాండీలో వేయాలి. అవి కొంచెం వేగిన తరువాత అల్లం, మిరపకాయలు నూరిన ముద్ద, కందిపప్పు బాండీలో వేసి వేయించుకోవాలి. ఈ కూర పొడిపొడిగా ఉండి అన్నంలోకి బాగుంటుంది.



క్యారెట్టు-టమాటో కూర

కావలసిన వస్తువులు :

క్యారెట్టు - 1/2 కిలో
టమాటాలు - 1/4 కిలో
ఉల్లిపాయలు - 2 పెద్దవి
అల్లం - 1 అంగుళం ముక్క
నూనె - పెద్ద గరిట
పచ్చిమిర్చి - 5
ఉప్పు - సరిపడా
పోపు సామాను - కరివేపాకు

తయారు చేసే విధానము :

క్యారెట్టు పొట్టు తీసి మిక్సీలో వేసి కొబ్బరి కోరులాగా చేసి పక్కన పెట్టుకోవాలి. ఉల్లిపాయలు సన్నగా ముక్కలు కోసుకొని అలాగే అల్లం పచ్చిమిర్చి కూడా ముక్కలు తరుక్కుని పక్కన పెట్టుకోవాలి. బాండీ పొయ్యిమీద పెట్టి కాలిన తరువాత నూనెవేయాలి. కాగిన తరువాత పోపు వేయాలి. తరువాత ఉల్లి ముక్కలువేసి కాస్త వేయించుకోవాలి. ఇవి కొంచెం వేగిన తరువాత క్యారెట్టు కోరును, మిర్చి అల్లం ముక్కలు కూడా వేసుకోవచ్చు. ఇవి కొంచెం వేగిన తరువాత టమాటో ముక్కలు, ఉప్పు కూడా వేసి కలియ బెట్టాలి. ఇవి బాగా ఉడికిన తరువాత దించి వేయాలి. ఇది అన్నంలోకి, చపాతిలోకి కూడా బాగుంటుంది.





చింతచిగురు కూర

కావలసిన వస్తువులు :

చింత చిగురు - 1/4 కిలో
పచ్చి మిరపకాయలు - 6
నూనె - చిన్న నేతి గిన్నెడు
పోపు సామాను - కరివేపాకు
ఉల్లిపాయలు - పెద్దవి 2
అల్లం - 1/2 అంగుళం ముక్క
ఉప్పు- సరిపడా

తయారు చేసే విధానము :

చింత చిగురు రెండు అరచేతుల మధ్యపెట్టి గట్టిగా గుండ్రంగా తిప్పితే పెద్దపుల్లలు ముదురువి విడిగా వస్తాయి. వాటిని ఏరిపారేయాలి. ఉల్లిపాయలు చిన్న చిన్న ముక్కలుగా కోసుకొని పక్కన పెట్టుకోవాలి. అలాగే అల్లం, మిరపకాయలు కూడా. పొయ్యిమీద బాండీపెట్టి కాలిన తరువాత నూనెపోసి మరగనివ్వాలి. తరువాత పోపువేసి కరివేపాకు వేయాలి. తర్వాత ఉల్లిముక్కలు వేసి కాస్త వేయించండి. చింత చిగురు పచ్చిమిర్చి ముక్కలు, అల్లం ముక్కలువేసి వేయించండి. కాస్త ఉప్పు వేసి నీళ్ళు చల్లండి. మగ్గిన తరువాత నీళ్ళు పోయే వరకు వేయించండి. ఇష్టం లేనివారు అల్లం వేయకపోయినా పరవాలేదు. దీనికి కాస్త ఉప్పు, కారం ఎక్కువగా ఉండాలి.

రుచి



మొఘల్ రైస్

కావలసిన వస్తువులు :

పలావు బియ్యం - 2 కప్పులు
నెయ్యి - 4 స్పూన్లు
ఉల్లిపాయ - 2
వెల్లుల్లి రేకులు - 6
యాలకులు - 8
కరివేపాకు - 2 రెమ్మలు
బాదం పప్పు - 5
లవంగాలు - 8
మిరియాల పొడి - 2 స్పూన్లు

తయారు చేసే విధానం :

బియ్యం కడిగి గంటసేపు నాననివ్వాలి. ఉల్లిపాయలు, వెల్లుల్లిని ముక్కలుగా కోయాలి. పొయ్యిమీద గిన్నె పెట్టి నెయ్యి పోసి కాగాక ఉల్లిపాయ, వెల్లుల్లి ముక్కలు వేసి వేయించాలి. వేగాక మిరియాల పొడి, యాలకుల పొడి, లవంగాలు, కరివేపాకు వేసి వేయించాలి. వేగాక బియ్యం పోయాలి. దానితో 1/2 కప్పు నీళ్లు పోసి మధ్య మధ్యలో కలియబెడుతూ ఉండాలి. చివరికి బాదం పప్పు ముక్కలు చల్లుకోవాలి. మొఘల్ రైస్ రెడీ.

ENTERED

దీపం ఏకాంతమే వెలుగు సమూహానిది



"రేపటి తరాలకు వ్యాఖ్యానించి చెప్పండి.. ఈ మట్టిలో అక్షరాలు చల్లిపోయానని" అంటూ ఎన్.గోపి తన కవితా వీలునామా రాసి పెట్టారు. "దీపం.. ఒక ఏకాంతం" అనే కవితాఖండికలో ఆయన పదికాలాల పాటు పది మందికి పనికి వచ్చే పలుకులతో కూడిన పంక్తులను ఏర్చికూర్చారు. లబ్దప్రతిష్టులుగా పేరుపడిన కవుల పుస్తకం నుంచి సహజంగానే కొంత మంది పాఠకులు కొన్ని అనుభూతులను ఆశిస్తారు. పాఠకుల ఆశకు అనుగుణంగానే చక్కటి భావాభినివేశాన్ని ఈ కవితా సంపుటి చదివిన వారికి పంచుతుంది. ఎన్.గోపి కవిత్వం అనగానే ఏ అనుభూతి స్ఫురణకు వస్తుందో.. అలాంటి అనుభూతి "దీపం ఒక ఏకాంతం" కూడా ఇచ్చింది. "నా నిమీలిత నేత్రాలలో తడి ఆరని ఓ కన్నీటి బిందువు మిగిలే ఉందని" తన "వసీయత్ నామా"లో అంటారు. ఆ తడి, ఆ స్పందించే గుణం, నేటి యాంత్రిక జీవనంలోని మనిషి కోల్పోతున్నాడు. కనీసం ఆ తడి గురించి, గుండెలో ఉండాల్సిన చెమ్మ గురించి గుర్తు చేసే కవులు ఉండడం ఎంతటి సామాజిక అవసరమో కదా అనిపిస్తుంది.

అర్థశాస్త్రాల్లో కనిపించే అంశాన్ని గోపీ కలం కవితామయంగా (గాజుతెర ఆర్థిక విధానమదీ) చెప్పిన తీరు నా స్వానుభవం కూడా. "ఎగ్జిబిషన్ దాని మిరుమిట్లు" దాదాపు అందరూ ఆస్వాదించిన వాళ్లే... "ఇక్కడ తెల్లారగట్ల ఊడ్చేవాళ్లకు రాలిపడిన కళ్లు దొరుకు తాయి/ ఇక్కడ కొనేది తక్కువ/ చూసేది ఎక్కువ/ చూసుక మురవటమే/ పేదవాడి వంతు" అన్న పంక్తుల్లో పేద మధ్య తరగతి జీవుల "కొనుగోలు శక్తి హీనత" దయనీయంగా కనబడుతుంది.

గోపీ కలం కన్ను నుండి విమానంలో దోమ కూడా తప్పించుకోలేదు. "వసుధైక కుటుంబ" భావనలో "అడవిపుత్రి"ని పలకరిస్తూ కాకి మాధవరావుగారి వేమన పద్యాల సాధనలోని "అనగనగ రాగం" వినేటప్పటికి ఈ పుస్తకంలోని 19 పేజీలు తిరిగిపోతాయి.

అలా ఎన్నో పేజీలు మరెన్నో భావవీచికలు ఆస్వాదిస్తూ ముందుకు పోయే పాఠకులను కొన్ని పేజీల్లోని కవితలు చొక్కా పుచ్చుకుని నిలేస్తాయి. "మక్కా మసీదులో బాంబు పేలుడు, రక్తంతో తడిసిన ఎర్ర పావురాలు/ ఎటు చెదిరి పోయాయో" వెతకమని పురమాయిస్తాయి. ఇంకొన్ని కవితలు "చైనా బూట్లలో పాదాలను కుక్కినట్లు/ అన్నీ అమెరికా వేర్‌లో అమరిక" అంటూ వాస్తవాన్ని ఛళ్లున బద్దలు కొట్టాయి. "మన దేశంలో రాజకీయాలది సమగ్ర వైఫల్యం/ చిత్రమేమంటే అవే మనకు దిక్కు" అంటూ సంతాపాన్ని ప్రకటిస్తాయి. "ప్రయోజనం బట్టే ఫిలాసఫీ/ అభివృద్ధికి సవాలక్ష నిర్వచనాలు" అంటూ మరికొన్ని అక్షరాలు పాఠకుని ఆలోచనాలోచనాలు తెరుచుకునేట్లు చేస్తాయి. ఇన్ని పేజీలు దాటాక చివరి పేజీలలో మనమంతా ఉలిక్కిపడేలా చేసే అక్షరాలు మనమీద దాడి చేస్తాయి.

"ప్రపంచమంత ఆధిక్యతపైన, ఆకాశమంత ధిక్కారం" అంటూ ఉరికంబం నుంచి సైతం ప్రపంచ శాసకుణ్ణి ఉరిమిరిమి చూసిన సద్దాం హుస్సేన్‌కి అక్షర కవితా సుమమాలను వేస్తారు. "దీపం ఓ ఏకాంతం" అంటూనే తనదైన ఏకాంతంగా వెలిగే దీపపు కాంతిలో సమూహ ప్రపంచ నైజాల్ని చూపిన అద్భుత కవి ఎన్.గోపి.

దీపంలో ఏకాంతం

(కవితా సంపుటి)

పేజీలు : 106, వెల : 60,

ప్రచురణ : జిష్ణు ప్రచురణలు, హైదరాబాద్, ప్రతులకు: 13-1/5 బి, శ్రీనివాసపురం, రామాంతపూర్, హైదరాబాద్-13.

విశాలాంధ్ర అన్ని పుస్తకకేంద్రాలు, ప్రజాశక్తి అన్ని బ్రాంచీలు.

త్రినేత్రుడు

అరుణకేతనం



సంకలనం : నల్లూరి వెంకటేశ్వర్లు, ఎస్వీ సత్యనారాయణ

వెల:20/-

పేజీలు : 63,

ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, అబిడ్స్& సుల్తాన్ బజార్, హైదరాబాదు, కాకినాడ, గుంటూరు, అనంతపురం, హన్మకొండ, తిరుపతి, కరీంనగర్.

దేవుడా!దేవుడా!

వల్లూరు శివప్రసాద్

వెల:15 రూ.

పేజీలు : 31,

ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, అబిడ్స్& సుల్తాన్ బజార్, హైదరాబాదు, కాకినాడ, గుంటూరు, అనంతపురం, హన్మకొండ, తిరుపతి, కరీంనగర్.

మఖ్దూం మొహియుద్దీన్



డా॥రాజ బహదూర్ గౌర్

వెల:15రూ.

పేజీలు: 41,

ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, అబిడ్స్& సుల్తాన్ బజార్, హైదరాబాదు, కాకినాడ, గుంటూరు, అనంతపురం, హన్మకొండ, తిరుపతి, కరీంనగర్.

వర్గపోరాట రూపాలు



ఆంగ్ల అనువాదం: ఎ.యెర్మకోవా & వి.రాత్నికోవ్.

తెలుగు అనువాదం : నిడమర్తి ఉమారాజేశ్వరరావు

వెల:15రూ.

పేజీలు : 31,

ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్, అన్ని బ్రాంచీలు.



నీలి నగరం

సూర్యకిరణాల వెలుగుల్లో పసిడిలా మెరిసిపోయే ఇసుక... ఆ ఇసుకలోంచి ఒయ్యారంగా నడిచే ఎడారి ఓడలు ...రాజస్థాన్‌లో సాధారణంగా కనిపించే దృశ్యం. ఈ ప్రకృతి సౌందర్యం రాజస్థాన్ స్పెషల్. ఆ రాష్ట్ర రాజధాని జైపూర్‌కి కూడా ఒక ప్రత్యేకత వుంది. అదేనండీ పింక్ సిటీ అంటాం కదా. జైపూర్ లానే జోధ్‌పూర్‌కు కూడా ఒక పేరుంది. అదే బ్లూ సిటీ. నగరంలోని ఇళ్లు, కట్టడాల రంగులను పరిశీలిస్తే 'ఔను...! నిజమే!!' అనేస్తారు ఎవరైనా. మరి మీరూ చూడండి. మీ నోటి వెంట కూడా అప్రయత్నంగా అదే మాట వచ్చేస్తుంది.

వ...చ్చే....సిం...దా...!







తెనాలి తెలివి

ENTERED

చూటీ

శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి కథ ఇది. ఆయన ఆస్థానంలో తెనాలిరామలింగడు వుండేవాడని మీకు తెల్సుకదా. ఆయన చాలా తెలివైన వాడు. ఎందరెందరో పరిష్కరించలేని సమస్యలను కూడా తన తెలివితో ఇట్టే చిక్కుముడి విప్పేవాడు.

అలాంటి రాజ్యంలో దొంగల బెడద ఎక్కువైంది. ఎంతమంది సిపాయిలు పహారా కాస్తున్నా దొంగతనాలు జరుగుతూనే వున్నాయి. జనాలు గోల పెడుతూనే వున్నారు. ఇదంతా రాయలవారికి పెద్ద తలనొప్పిగా తయారైంది. ఏం చేయాలో పాలుపోక తెనాలి రామకృష్ణుడిని పిలిపించి విషయం అంతా చెప్పారు. తెనాలి కాసేపు ఆలోచించి...

"రాజా! నాకు సమస్య ఏంటో చెప్పారుకదా. ఇంక మీరు నిశ్చంతగా వుండండి. అసలు ఆ విషయమే మర్చిపోండి" అన్నాడు భరోసా ఇస్తున్నట్టు.

తెనాలి రామకృష్ణుడు సైన్యాధికారితో మాట్లాడి దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటుచేశాడు. వారంతా తెల్లవార్లూ కంటిమీద కునుకు లేకుండా కాపలా కాస్తున్నారు. అయినా దొంగతనాలు పెరిగాయే కానీ తగ్గలేదు.

ఆ తర్వాత కూడా నాలుగైదు రోజులపాటు ఇలా చూసీ చూసీ... రాయలవారికి విసుగొచ్చి మళ్లీ తెనాలి రామకృష్ణుడిని పిలిపించి

"ఏమయ్యా తెనాలీ! మొన్న దొంగలను చిటికెలో పట్టుకుంటానన్నట్టు మాట్లాడావు! దొంగలు స్వేచ్ఛగా విహరిస్తున్నారు. ఏం చేస్తున్నావు?" అన్నారు కోపంగా.

"ప్రభూ! కాస్త ఓర్పు వహించండి. ఇవాళో రేపో పట్టేస్తాంగా" అని చెప్పి వెళ్లిపోయాడు.

* * *

తెనాలి మరుసటిరోజు ఓ వజ్రాల వ్యాపారిని కలిశాడు. అతని దగ్గర వున్న బంగారు నగలు, వజ్రాలు, వైఢూర్యాలు...అన్నీ చూసి... మరుసటి రోజు వాటిని ప్రదర్శనకు పెట్టమన్నాడు. అతను సరేనని చెప్పాడు.

చెప్పినవిధంగానే అతను వజ్రవైఢూర్యాల ప్రదర్శన పెట్టాడు. జనాలు తండోపతండాలుగా వచ్చి చూసి వెళ్లారు. చీకటి పడ్డాక ప్రదర్శన ముగించి అన్నీ భద్రంగా దాచిపెట్టి తాళం వేసి నిద్రకు ఉపక్రమించాడు వ్యాపారి.

అయితే అదే రోజు రాత్రి వ్యాపారి ఇంట్లో దొంగతనం జరిగింది. దొంగలు మొత్తం దోచుకెళ్లారు. అది చూచుకొని అతగాడు గుండెలు పగిలేలా ఏడ్చాడు. ఈ వార్త వెంటనే రాజదర్బారుకు చేరింది. తెనాలి రామకృష్ణుడు సిపాయిలతో సహా అక్కడకు చేరుకున్నాడు. జనాలంతా పోగయ్యారు. అయితే రామకృష్ణుడు సిపాయిలవైపు తిరిగి...

"మీలో కొందరు గ్రామాన్ని చుట్టుముట్టండి. కొందరు గ్రామ ప్రజలందరినీ ఇక్కడికి రమ్మని చెప్పండి' అన్నాడు.

వారంతా తెనాలి చెప్పిన విధంగానే చేశారు.

రామకృష్ణుడు ప్రజలందరినీ వరుసగా నిలబడమని చెప్పి ఒక్కొక్కరి చేతులు చూపించమన్నాడు. వారిలో కొందరి చేతులకు రంగు వుంది. మొదట కాదన్నా తర్వాత తామే వ్యాపారి ఇంట్లో దొంగతనం చేశామని అంగీకరించారు వారు. వారిని బంధించి దర్బారుకు తరలించారు. దాంతో దొంగలబెడద తప్పినందుకు అందరూ సంతోషించారు.

కానీ రాయలవారికి ఒకటే సందేహం. తెనాలి ఆ దొంగలను ఎలా పట్టుకున్నాడు? అని. అదే అడిగాడుకూడా. దానికి తెనాలి నవ్వుతూ...

"ప్రభూ! మన సైన్యంలోనే కొందరు దొంగలకు సహకరించారు. అందువల్ల సైనికులు ఎప్పుడు ఎలా వచ్చేదీ వారికి ముందుగానే చేరవేశారు. దాంతో వారు తెలివిగా తప్పించుకున్నారు. అందుకే నేను చిన్న ఉపాయం ఆలోచించాను. వ్యాపారితో ముందుగానే మాట్లాడాను. నగలు, వజ్రాలు దాచిపెట్టిన పెట్టెకు రంగు వేయించాను. అదంతా పచ్చిపచ్చిగా వుండడంతో దొంగలందరి చేతులకు, బట్టలకు అంటింది. దాంతో దొంగలను పట్టుకోవడం సులభమైంది' అన్నాడు. తెనాలి తెలివిని అభినందిస్తూ... అతనికి వంద బంగారు నాణాలను బహూకరించారు రాయలవారు.